
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 19, ఆగష్టు 2024 16 పేజీలు


## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం



16లో..

# రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**పరకాల- ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిశృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో రూ. 5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు, రూ.11.74 కోట్లతో అమృత్ 2.0 పథకానికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా పరకాలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య తదితరులు పూలమొక్కలు పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగం పలికారు.

2వ పేజీలో...

## రైతుబంధు పడకపోయె.. రుణమాఫీ కాకపోయె



రైతులకు దొరకని అప్పులు

జిల్లాలో సగానికి పైగా అమలుకాని రుణమాఫీ

బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతన్నలు

అమలుకు నోచుకొని ఆరు గ్యారెంటీలు

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వంలో తొలకరి జల్లులు పడకముందే ప్రతి రైతు ఖాతాల్లో రైతుబంధు జమ అయ్యేది. ప్రతి రైతు తనకు కావాల్సిన విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు ఆ డబ్బులు ఎంతగానో ఉపయోగపడేవి. అయితే నూతన ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీలు గుప్పించడంతో రైతులు చూపు కాంగ్రెస్ వైపు మళ్లింది.

2లో..

## ఏసీబీ వలలో గుంజేడు ఆలయ ఈఓ



2లో..

**కొత్తగూడ , ప్రభాతవార్త** మండలంలోని గుంజేడు ముసలమ్మ దేవాలయ ఆవరణలో పూజ సామాగ్రి విక్రయిస్తున్న యజమాని నల్లపు సాంబయ్య నుండి దేవాలయ గర్బగుడిలోనే లంచం తీసుకుంటుండగా దేవాలయ ఈవో బోగోజు బిక్షమాచారీ ఏసీబీ డిఎస్పీ సాంబయ్య కు అడ్డంగా దొరికాడు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పూజ సామాగ్రి విక్రయిస్తున్న దుకాణ యజమాని సాంబయ్యను గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ తన నుండి ప్రతి సంవత్సరం డబ్బులు ఇవ్వాలని లేకుంటే ఇకనుండి దుకాణం తీసేయమని బెదిరిస్తుండడంతో ఏసీబి అధికారులను ఆశ్రయించానని అన్నారు.

## మీ ప్రేమ వెలకట్టలేనిది కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటా : పొంగులేటి



**గీసుకొండ ప్రభాతవార్త :** గురువారం రోజున నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్య క్రమాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుపా సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గీసుకొండ మండలం, 16వ డివవిజన్..

16లో..

## గుట్కా స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా



2లో..

బారిగా టొబాకో ప్రొడక్ట్ పట్టివేత

3 గురికి నోటీసులు

**గీసుకొండ ప్రభాతవార్త :** వరంగల్ జిల్లాలో ప్రభుత్వ నిషేదిత టొబాకో ప్రొడక్ట్ స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝులిపించారు.






# రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీ ఆవరణంలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంఒల పరకాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆయా శాఖ అధికారులతో సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో కూడా టెక్స్‌టైల్ పార్కుతో పాటు అభివృద్ధి అంశాలపై సమీక్షించినట్లు చెప్పారు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుతో ఈ ప్రాంత అభివృద్ధి రూపురేఖలు మారనున్నాయని అన్నారు. రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కొరియా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి పెద్ద కంపెనీలతో చర్చలు జరుపాలని, ఆయ సంస్థల ప్రతినిధులు కొద్ది రోజుల్లో ఇక్కడ పర్యటించి టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలు పెట్టడానికి సముచిత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇది శుభవార్త అని అన్నారు. వరంగల్, హన్మకొండ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి భూసేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం విలువైన భూములు అనేది వాస్తవమని, ప్రజలకు, రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా పరిహారం అందిస్తామన్నారు. భూములు ఇస్తున్న రైతులకు మంచి పరిహారం అందిస్తుందని, ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజలకు రైతులకు అనుకూలంగా ఉండే విధంగా మంచి పరిహారం అందించాలని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. హైవే కోసం భూములు ఇస్తున్న రైతులకు 40 శాతం వరకు పరిహారం అందించినట్లు పేర్కొన్నారు. మిగతా పరిహారాన్ని అందించేందుకు స్థానిక శాసన సభ్యులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి రాబోయే కొద్ది రోజుల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం కావాల్సిన మొత్తం ఏరియాను కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌హెచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందజేయనున్నట్లు తెలిపారు. వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా కొనయామకుల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం సుమారుగా రూ.41 కోట్లను మంజూరు చేశారని చెప్పారు. పనులను పూర్తి చేసేందుకు ఏజెన్సీని కూడా ఫైనల్ చేశారని అన్నారు. అప్పుడు ఒకపక్క గోదావరి పరివాహక ప్రాంతం, మరోపక్క కృష్ణా పరివాహక ప్రాంతంలోని రిల్డ్‌లో ఈ లిప్టు ఉంటుందని, కాకతీయ కెనాల్ మీద లిప్టు ఏర్పాటు చేయడం కోసం ఆనాడి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గత ముఖ్యమంత్రి హయాంలో ఈ పనులకు సుమారుగా రూ.114 కోట్లకు పెంచారని పేర్కొన్నారు. 14వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు కొంత వరకైతే పనులను పూర్తి చేశారని, వాటికి మోటర్లను కొన్నారని, కాని వాటిని కనీసం డ్రైరన్‌కూడా చేయలేదన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ఆ లిప్టు ఇరిగేషన్ను ఈ ప్రభుత్వం ప్రారంభించబోతుందని ఈ ప్రాంత రైతులకు ఇక్కడి నుంచి తెలియజేస్తానని అన్నారు. గత ప్రభుత్వం పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆర్భాటంగా మొదలుపెట్టిందని అన్నారు. ఆసుపత్రిలో భవనం పైపెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకరంగా మారిందని స్థానిక ఎమ్మెల్యే అధికారులు చెబుతున్నారని వెంటనే పాత ఆసుపత్రిని తరలించి వైద్య సేవలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాబోయే నెల రోజుల్లోనే ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్‌ను పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పరకాల మున్సిపాలిటీని ఆనుకొని ఉన్న సమీపంలోని చెరువు అలుగు పోస్తుండడంతో అక్కడి నుండి నీరంతా పరకాలను ముంచేత్తుతుందన్నారు. దానికి సంబంధించిన డ్రైన్ సరైన వెడల్పు,



పొడవు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పాడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రూ.4కోట్లతో పనులను సరైన విధంగా టెక్నికల్గా చేపట్టలేదన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన విధంగా డ్రైనేజీల నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాలకు పట్టణాలకు మంచినీరు అందించేందుకు అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించాల్సి ఉండగా ఆనాటి ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తామని తెలిపారు. ఇటీవల మిషన్ భగీరథకు సంబంధించి సర్వే నిర్వహించగా 51 శాతం మంచి నీరు రావడం లేదని ఆ సర్వేలో తేలిందన్నారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలకు, ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీటిని తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగానే 11 కోట్లకు పైగా నిధులతో పరకాలలో అమృత్ పథకానికి ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. అభివృద్ధిని సంక్షేమాన్ని సమతులంగా రాష్ట్రంలో చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వరంగల్ ఎంపి కడియం కావ్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, పరకాల మున్సిపల్ ఛైర్ పర్సన్ అనిత, ఎమ్మెల్సీ బస్వరాజ్‌సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానాజీవాకడే, పరకాల ఆర్డీవో డాక్టర్ కే.నారాయణ, మున్సిపాలిటీ కమీషనర్ నరసింహ, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# గుట్కా స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా

మొదటి పేజీ తరువాయి

అందులో భాగంగా భారిగా టొబాకో స్టాకు పట్టుకొని 3 గురికి నోటీసులు గీసుకొండ పోలీసులు జారీ చేశారు. ఇందులో టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు సిఐ రవికుమార్, సిఐ పవన్ కుమార్ రెండు బృందాలుగా ఏర్పాటు అయి బస్తి చేశారు. ఆదివారం తెల్లవారుజామున పిన్నవారి వీదిలో 1.79.260, గొర్రెకుంటలో 70,140, మట్వాడలో 92,560 విలువగల టొబాకో ప్రొడక్ట్ పట్టుకున్నారు. ప్రభుత్వ నిషేధిత వ్యాపారం చేస్తున్న వారికి నోటీసులు జారీచేశారు.

# ఎసిబి వలలో గుంజేడు ఆలయ ఈఓ



మొదటి పేజీ తరువాయి

ఆదివారం దేవాలయంలోని అమ్మవారి గర్భగుడి పక్కన కౌంటర్ వద్ద పూజారి బిక్షమాచారికి 20 వేలు ఇస్తుండగా ఏసీబీ దొరికి పోవడంతో అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని అన్నారు.ఆయన తో పాటు ఎస్పై శ్యామసుందర్,రాజులు ఉన్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఇఒ స్వగృహంలో కూడా ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించి 240 గ్రాముల వెండి, రూ.1.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది..

# జిల్లాను కరువు ప్రాంతంగా చేయకండి

## సాగర్ నీటిని వృధా చేస్తున్న వైనం...పట్టించుకోని ప్రభుత్వం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త**

: ఒక వైపు తక్కువ వర్షాలు మరోవైపు త్రాగు సాగుకు నీటి కరువుతో ఇబ్బందులు పడుతున్న నల్లగొండ జిల్లాను కరువు ప్రాంతంగా చేయకండి అని కోరారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం నుండి దాదాపు 4000 కూసెక్కుల నీరు ప్రతి రోజు నాగార్జున సాగర్‌కు వస్తుండగా ఆ నీటిని కాలువల ద్వారా చెరువులు నింపకుండా గెట్లు ఎత్తి గోదావరి కలిపి వృధా చేస్తున్నారని అటు అధికారులపై ఇటు ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.కాలువల ద్వారా చెరువులను నింపాలని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యమనే అన్నారు.ఖమ్మంలో కేసీఆర్ మొదలు పెట్టి పూర్తి చేసిన ప్రాజెక్టులకు సాగర్ నుండి నీరు తీసుకుపోయి తామే కట్టినట్టుగా గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వంకు నల్లగొండలో ఉన్నటువంటి జీవనాధార ప్రాజెక్టులయిన బ్రాహ్మణ వెల్లెంల, పానగల్లు ఉదయ సముద్రం, ఐటిపాముల ప్రాజెక్టు లాంటి ఎన్నో చెరువులను నింపాలనే చిత్తశుద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గురుశిష్యుల సంబంధం కొరకు తెలంగాణ ప్రాంతాన్ని ఎడారి చేస్తున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా పాలకులు, అధికారులు నకిరేకల్ ప్రాంతంలో ఉన్న ధర్మారెడ్డి , పిల్లాయిపల్లి కాలువలతో పాటు తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో నిర్మించిన కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని విజ్ఞప్తి చేశారు.

# రైతుబంధు పడకపోయె.. రుణమాఫీ కాకపోయె

మొదటి పేజీ తరువాయి

దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపటింది. అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నా కనీసం రైతులకు పెట్టుబడి సాయం కింద ఒక్క రూపాయి కూడా రైతుబంధు ఇచ్చిన దాఖలాలు లేవు. రైతులు పెట్టుబడి సాయం కొరకు అప్పుల కొరకు మళ్లి వ్యాపారుల బాట పట్టారు. ఎక్కడికి వెళ్లిన డబ్బులకు ఏం తాకట్టు పెడుతావని వ్యాపారస్తులు అడుగుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో రైతుల్లో ఎం చేయాలో తెలియక సతమతం అవుతున్నారు. గత ప్రభుత్వంలో వచ్చిన రైతుబంధుతో విత్తనాల కొనుగోలు చేయడమే కాకుండా కూలి పనులకు వచ్చిన వారికి కూడా ఇవ్వడానికి డబ్బులు సరిపడేవి. అయితే ఇప్పుడు దీనికి పూర్తిగా భిన్నంగా ఉండడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. ప్రభుత్వం మాత్రం రైతు రుణమాఫీ అంటూ కాలం వెల్లదీస్తూ రైతుబంధు ఊసే ఎత్తడంలేదు.

**-జిల్లాలో సగానికి పైగా అమలుకు నోచుకోని రైతురుణమాఫీ:**

ఎన్నికలకు ముందు వరంగల్ రైతుడిక్లరేషన్‌లో మేము అధికారంలోకి రాగానే ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తామని స్వయాన పార్టీ అధినాయకత్వమే ప్రకటించారు. అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి చేశారు. కాని మీరు మళ్లి వెంటనే లోను తీసుకొండి మేము అధికారంలోకి రాగానే ఇప్పుడు తీసుకున్న రెండు లక్షలకు కూడా రుణమాఫీ చేస్తామని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక బహిరంగ సభల్లో ప్రకటించారు. దీంతో రైతన్నలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చాక రుణమాఫికి తెల్లరేషన్‌కార్డు అని, కుటుంబంలో ఒక్కరికి మాత్రమే రుణమాఫీ అని ఇప్పుడు అనేక సాకులు చుపుతూ జిల్లాలో సగానికి పైగా రైతన్నలకు రుణమాఫీ చేయని దుస్థితి నెలకొంది. గద్దెలెక్కడం కొరకు అమలుకాని అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక రైతులను విస్మరించడం ఎంతవరకు సబబు అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ అమలు కాని వారు బ్యాంకుల చుట్టూ తిరుగాల్సి వస్తుందని బ్యాంకు అధికారిని అడిగితే వ్యవసాయ శాఖ వారిని సంప్రదించాలని వారిని అడిగితే బ్యాంకు వెళ్లమని ఇలా తిప్పుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఇప్పుడు వరినాట్ల సీజన్ కావడంతో రైతులు అటు వ్యవసాయ పనులు చేయాలా ఇటు బ్యాంకుల చుట్టూ తిరుగాలా అని తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఇచ్చిన హామి మేరకు రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**-ఊసేలేని మహాలక్ష్మి పథకం:**

ఎన్నికల హామిల్లో భాగంగా మహిళలకు ప్రతి ఒక్కరికి మహాలక్ష్మి పథకం కింద రూ.2500 అందజేస్తామని చెప్పి కనీసం ఆ ఊసె ఎత్తడం లేదు. మహిళలు మహాలక్ష్మి పథకం ఎప్పుడు అమలు చేస్తారో అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అసలు ఈ పథకం అమలుకు నోచుకుంటుందా లేదా అనే అయోమయంలో మహిళలు ఉన్నారు.

**-అమలుకాని నిరుద్యోగభృతి:**

చదువుకొని ఏ ఉద్యోగం లేకుండా ఖాళీగా ఉన్న వారికి నిరుద్యోగ బృతి కింద రూ.3000 ఇస్తామని హామి ఇచ్చి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో యువతలో కలత మొదలైంది. ఇంకా ఎన్ని నెలలు గడిస్తేగాని నిరుద్యోగ భృతి అందజేస్తారని యువత ప్రశ్నిస్తున్నారు.

**-అమలుకాని ఆసరా పెన్షన్లు:**

ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.6వేలు, వయోవృద్ధులకు రూ.4వేలు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వలేదని వారు వాపోతున్నారు.

ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజావాణి ధరఖాస్తు తీసుకున్నారు తప్పా అందులో ధరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్‌లకు సంబంధించి ఊసే ఎత్తడం లేదు. అదేవిధంగా ఇలా అనేక రకాల హామిలు ఇచ్చి అటు మహిళలు, ఇటు యువతతో పాటు రైతులకు ప్రభుత్వం శటగోపం పెట్టిందని పలువురు ఆరోపిస్తున్నారు.

## దుర్గామాత గుడికి విరాళం అందజేత

కేసముద్రం, ఆగస్టు 18, (ప్రభాతవార్త



మండలంలోని బోడతండాలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మతల్లి గుడిలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల మొదటి రోజు ధనసరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న రూ.63వేలు తన వంతు విరాళంగా అందజేసారు. బోడతండాలో దుర్గమ్మ గుడిని కొత్తగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు ఆదివారం ఆ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఉపసర్పంచ్ అమ్మవారికి మొక్కుకొని కానుకగా ఆ మొత్తాన్ని సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కేసముద్రం, ఆగస్టు 18, (ప్రభాతవార్త



కేసముద్రంలోని గీతాంజలి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల వేదికగా సమావేశమయ్యారు. గీతాంజలిలో 2003-04 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి చదివిన మిత్ర బృందం ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఆదివారం కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు కరిగిపోతున్న నైతిక విలువలను పెంచాలని పిల్లల్లో క్రమశిక్షణ దేశభక్తిని పెంచాలని సూచించారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారందరూ వారి వారి వృత్తులను ప్రేమించి అందులో అత్యున్నత స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ఘన యాదగిరి, గరిసేపల్లి నరసింహస్వామి, కె సాయిలు, బి బాలరాజు, భూమటి నవీన్‌కుమార్, సిహెచ్ శ్రీనివాస్, బండారు నిర్మల, ఎల్ సంతోష్‌కుమార్, బి రవి, పూర్వ విద్యార్థులు వెలిశాల నవీన్, టి రాజు, ఎస్ సృజన్, రాజశేఖర్, ఎన్ ప్రవంతి, ఎస్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తనయులు

కేసముద్రం, ఆగస్టు 18, (ప్రభాతవార్త



మండలంలని మహమూద్‌పట్నం శివారు కాలనీ తండాకు చెందిన పోలేపాక వీరస్వామి మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన విగ్రహాన్ని ఆదివారం కటుంబ సభ్యులు ఆవిష్కరించారు. వీరస్వామి మూడవ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన భార్య సరోజన, కుమారులు కమలాకర్, రాజుల ఆధ్వర్యంలో ఈ విగ్రహన్ని ఏర్పాటు చేసారు. తమ కొరకు కష్టపడి తమ పట్ల ప్రేమానురాగాలు ప్రదర్శించిన తమ తండ్రి జ్ఞాపకార్థం రూ.లక్ష వెచ్చించి ఈ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీరస్వామి కూతుళ్ల స్వరూప, రమ, సునీత, గ్రామస్తులు ఎల్లయ్య, నరేష్, విజేందర్, నరేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

కేసముద్రం, ఆగస్టు 18, (ప్రభాతవార్త

కేసముద్రం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి అశోక్, రావుల నవీన్‌రెడ్డిలు తెలిపారు. పట్టణంలోని హరిహర గార్డెన్‌లో ఆరోజు క్లబ్ సభ్యుడు మదిపెద్ది వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించనున్న ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని యువకులు రక్తదానం చేసేందుకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఈ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# కేసముద్రంలో సర్వాయి పాపన్న జయంతి

కేసముద్రం, ఆగస్టు 18, (ప్రభాతవార్త



కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అమీనాపురంలోని కెజిఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఈ వేడుక ఏర్పాటు చేయగా సంఘం అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ వీరోచిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చీకటి వెంకట్రామనర్సయ్య, తండ వెంకన్న, బొగ్గుల నాగయ్య, కన్న యాకయ్య, చీకటి వేలాద్రి, సిహెచ్ వెంకన్న, ఎం రవీందర్, సిహెచ్ సమ్మయ్య, బి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి మండల మీడియా పాయింట్ అధ్యక్షుడిగా ఎలుక రాజు

హసన్ పర్తి, ఆగస్టు 18, (ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల ప్రెస్ క్లబ్(మీడియా పాయింట్) నూతన అధ్యక్షుడిగా వార్త జాతీయ దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ ఎలుక రాజు సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హసన్ పర్తి మండలంలో పత్రికా విలేకరులుగా పనిచేస్తున్న సభ్యులు ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వరంగల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వరంగల్ ప్రెస్ క్లబ్ ఆదేశాల మేరకు ఈసీ మెంబర్ కె.సంజీవయ్య ఆధ్వ ర్యంలో ఈ ఎన్నికలు నిర్వహ . ప్రధాన కార్యదర్శిగా గోల్లే రవీందర్, కోశాధికారిగా తాళ్లపల్లి స్వామి కుమార్, ఉపాధ్యక్షుడిగా నద్దునూరి బాబురావు, కార్యవర్గ సభ్యులుగా



గడ్డం సంపత్ కుమార్, కనుకుంట్ల సతీష్, కాందారి అనిల్ కుమార్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. అలదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా కందుకూరి సంజీవయ్య, గౌరవ సభ్యులుగా సయ్యద్ అహ్మద్, నాయకపు సుభాష్ గౌడ్‌లను నియమించుకున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని అధ్యక్షుడు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన మండలంలోని పత్రిక మిత్రులకు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యుత్ మోటారు చోరీ

కొత్తగూడ ఆగస్టు 18 (ప్రభాతవార్త

కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన ఇర్ప జయమ్మ అనే రైతు భూర్కపల్లి వాగు సమీపంలో తనకున ఎకరం పొలం వద్ద మోటర్ పెట్టి వ్యవసాయం సాగు చేస్తున్నామని,శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ ను దొంగిలించినట్లు తెలిపారు.ఆదివారం ఉదయం మోటర్ వేయడానికి వెళ్లగా మోటర్ మాయమై ఉన్నట్లు తెలిపారు.గతేడాది కిందట కూడా దుండగులు మోటర్ దొంగలించినట్లు బాధితురాలు జయమ్మ వాపోయారు.అప్పులు చేసి మరో మోటర్ తీసుకుంటే మళ్ళీ శనివారం రాత్రి దొంగలు ఎత్తుకెల్లారని వాపోయారు.వరుస మోటర్ల దొంగతనాలతో వ్యవసాయం చయడానికి అప్పులు చేయాల్సి వస్తుందని బాధితురాలు బోరున విలపించారు.మండల కేంద్రంలో సీసీ కెమరాలు,పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేస్తే మండలంలో ఇలాంటి సంఘటనలు తగ్గుతాయాని గ్రామస్థులు వాపోతున్నారు.

# మురళీ ఆశయ సాధన కై పోరాడుదాం



కొత్తగూడ ఆగస్టు 18 (ప్రభాతవార్త

విప్లవోద్యమ దళపతి మురళి ఆశయ సాధనకై పోరాడుదాం అని ఇఫ్ట్ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు అన్నారు.మురళి 22 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పాలడుగు కృష్ణ స్మారక భవనంలో మురళి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ మురళి రోళ్లగడ్డ అడవుల్లో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో నేల కొరిగాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాసర్ల లక్ష్మయ్య,పింగిలి యాదయ్య,పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి పోలింగ్

కొత్తగూడ ఆగస్టు 18 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి భూర మల్లేషం, వల్లకాటి రాజ్‌కుమార్‌లు పోటీలో ఉన్నారు. దేశంలోనే ఓట్ల ద్వారా ఎన్నిక నిర్వహించడం ఇది మెదటిదని కొత్తగూడ మండల అధ్యక్షులు కుసుమ రాజన్‌బాబు అన్నారు.ఆదివారం కొత్తగూడ మండల కేంద్రంలోని హిరోషోరూం లో ఎన్నికల కమిషన్ ఆదారంగా నిర్వహించామని అన్నారు.మండలంలో 200 ఓట్లు ఉన్నామని అందులో పోలింగ్ అయినవి 192 ఓట్లు అయ్యాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు నేడు హైదరాబాద్ లో ఉంటాయని అన్నారు.

# బహుజన కులాల పోరాటయోధుడు

**మొగుళ్లపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

బహుజన కులాల పోరాటయోధుడు, తిరగులేని విప్లవ వీరుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిరస్మరణీయుడని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్‌లు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను జైగౌడ్ ఉద్యమ యువజన సంఘం మండల అధ్యక్షుడు బత్తిని వెంకటేశ్వర్ గౌడ్ నేతృత్వం లో గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ...ఏ కారణం చేతనో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు పేరు, గౌరవం, గుర్తింపు దక్కలేదన్నారు. మురాఠా యోధుడు ఛత్రపతి శివాజీకి సమకాలీకుడైన పాపన్నది...గౌడులు సగర్వంగా చెప్పుకునే చరిత్ర మరిచిన జాతి ముద్దుబిడ్డన్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా 374వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికరంగా ప్రకటించిందన్నారు. అందులో భాగంగానే ఈనెల 18న బహుజన శ్రామిక రాజ్య స్థాపన కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట యోధునికి దక్కిన ఆ అరుదైన గౌరవాన్ని వేడుకగా గ్రామ, గ్రమాన గీతా కార్మికులమంతా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు, కాంగెస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, యువజన కాంగ్రెస్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు నీలం రాజు, బహుజన నాయకులు బండారి కుమార్, మంగళపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం పెద్దలు బత్తిని శంకరయ్య గౌడ్, బత్తిని స్వామి గౌడ్, జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బత్తిని భాస్కర్ గౌడ్, వడ్లకొండ అశోక్ గౌడ్, శ్రీపతి శ్రీనివాస్ గౌడ్, చెక్క నరేష్ గౌడ్, వేముల రమేష్ గౌడ్, బత్తిని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**ప్రభాతవార్తప్రతినిధి-జయశంకర్‌భూపాలపలి**దోపిడి, భూస్వాముల, పెత్తందారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తందారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. సాధారణ గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్ప వీరుడని తెలిపారు. సమాజంలో నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, వివిధ కల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు తిరిగితే బంజేరు దొడ్డికే

**-15 పశువులను బంజేరు దొడ్డికి తరలించిన పంచాయతీ సిబ్బంది**

**కాటారం, ఆగస్టు 18, ప్రభాతవార్త** కాటారం మండల కేంద్రంలో ప్రధాన రహదారులపై రోడ్లపై పశువులు సంచరిస్తే బంజేరు దొడ్డికి తరలించడం జరుగుతుందని కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ శఫీర్ ఖాన్ తెలిపారు. ఆదివారం రోడ్లపై తిరుగుతున్న 15 పశువులను గ్రామపంచాయతీ సిబ్బంది చేత బంజేరు దొడ్డికి తరలించారు. ఇట్టి పశువులకు ఒక్కొక్కదానికి రూ. 1000/- జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వారంలోగా పశు యజమానులు వచ్చి జరిమానాతో పాటు వారి పశువులను తీసుకు వెళ్ళాలని సూచించారు. లేని పక్షంలో అట్టి పశువులకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున సంబంధిత యజమానులు గమనించి రోడ్లపై పశువులు తిరుగకుండా చూసుకోవాలని



పంచాయతీ కార్యదర్శి తెలిపారు. రోడ్లపై పశువులు తిరగడం మూలంగా ప్రమాదాల భారిన అనేకమంది పడుతున్నారని, కావున రోడ్లపై పశువులు తిరగనివ్వ కుండా పశువుల యజమానులు చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలోకాటారం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో, బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్న జయంతి వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న దళిత బహుజనులందరిని ఏకం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మొగలలపై దండెత్తి యుద్ధం చేసి వారిని పారాదోలిన ఘనత ఉన్న దీశాలి అని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుర్రపు తిరుపతి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఉయ్యాల రమేష్ గౌడ్, రాజకుమార్, సాంబశివుడు, నరేష్, కరుణాకర్, శ్రీనివాస్ గౌడ్, ఆముదాలపల్లి శ్రీనివాస్, కృష్ణ,గుమ్మడి సత్యనారాయణ, బంజర్ల రవి, అలకొండ కుమార్, గడ్డం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

**చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మండలంలోని జడలపేట గ్రామానికి చెందిన బండారి ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులను 1997 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సహచరుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. రూ 30వేల నగదును మృతుడి భార్య రజిత, కుమారుడు జస్వంత్, కుమార్తె సృజన, తల్లి రాధమ్మలకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మృతుడి బాల్య మిత్రులు పసుల శ్రీనివాస్, మధుకర్, రమణారెడ్డి, రవీందర్, రాంబాబు, దేవేందర్, దుర్గాప్రసాద్, నక్కా రవి, రమేష్, కుమార్, రవి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ప్రభాకర్ బాల్యమిత్రులను పొగడ్తలతో ముంచెత్తారు.

## సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనలో పయనించాలి

**చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని ఏవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంది వేడుకలను ఆదివారం నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుర్రపు రాజేందర్, జన్నె యుగేందర్, పర్లపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల అప్పగింత

**-పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**

**కాటారం, ఆగస్టు 18, ప్రభాతవార్త** పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీసులు గుర్తించారు. జాదరావుపేట గ్రామానికి చెందిన కటుకు సతీష్, దామరకుంట గ్రామానికి చెందిన పెంట రవిలకు చెందిన సెల్ ఫోన్‌లను కాటారం ఎస్సై మ్యాక అభినవ్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వెనువెంటనే స్పందించిన పోలీసులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



## తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 18 ప్రభాతవార్త :*

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను కేయూ మొదటి గేటువద్ద బీసీ విద్యార్థిసంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరగంటి నాగరాజుగౌడ్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ పాలకమండలి సభ్యులు డా.చిర్ర రాజుగౌడ్ మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి, తెలంగాణ ధీరత్వానికి ప్రతీకైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్టమొదటి దేశంలో బహుజన రాజ్యాధికారం రావాలని మొదటిగా పోరాటం చేసినటువంటి నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. సీబీఎస్ఈ పాఠ్యపుస్తకాల్లో పాపన్నగౌడ్ చరిత్రను ముద్రించి భావితరాలకు అందించాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకపోవాలన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి నరేష్‌గౌడ్, డా.మామిడిశెట్టి నాగరాజుపటేల్, డా.చిలుముల నాగేశ్వర్‌రావు, అన్వర్‌పాషా, అనురామ్,మణికంఠ, డా.మల్లేశ్, డా.సుధాకర్, నాగరాజు, కృష్ణ, రాజశేఖర్, సందీప్, నరేందర్, ప్రదీప్, సాయి పాల్గొన్నారు.

## నేడు కేయూలో వ్యవస్థాపక దినోత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 18 ప్రభాతవార్త :*

కేయూ 48వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 19(సోమవారం) మధ్యాహ్నం 3గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో విస్తృత ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్‌ఛాన్సలర్ ఇన్‌చార్జి కరుణ వాకాటి విచ్చేస్తారని, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సీనియర్ ఆచార్యులు, పూర్వపు ప్రొ.వైస్‌ఛాన్సలర్ ఆచార్య బి.రాజశేఖర్, న్యాక్ అక్రిడిషన-ర్యాంకింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై విస్తృత ఉప న్యాసం చేస్తారని, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశో ధకులు, విద్యార్థులు హాజరు కావాలని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు.

## ఘనంగా హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

*రాయపర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :*

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాయపర్తి మండలకేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ నాయకులు హనుమాన్ల తిరుపతిరెడ్డి పాల్గొని పెద్దఎత్తున ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేకపూజలు చేసి పార్టీ కార్యాలయ ఆవరనలో మొక్కలు నాటారు. అనంతరం వేయిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వందల సంఖ్యలో స్థానిక యువకులు, పార్టీ నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో మామిడాల తిరుపతిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు హమ్యనాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, ముఖ్యనాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్‌నాయకులు సోషల్‌మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



## సిఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*హసన్ పర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త:*

హసన్ పర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ చేరాలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్



మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చాడు. ఈ సందర్భంగా రజిని కుమార్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తాయని తెలిపాడు. సిఐని కలిసిన వారిలో బైరాన్ పల్లి మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, సిద్దాపురం మాజీ సర్పంచి ధనలక్ష్మి కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

### -బీమా చెక్కు అందజేసిన చల్లా ధర్మారెడ్డి

*పరకాల, ఆగస్టు 18, ప్రభాతవార్త*

ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నాంపల్లి రవీందర్ కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు చేసిన రూ.2లక్షల చెక్కును రవీందర్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేస్తూ ఏదైనా కారణంతో అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రతి కార్యకర్తకు జీవిత భీమా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసి ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.

# పేదల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

### -రైతులందరికి రుణమాఫీ
### -టెక్స్‌టైల్ పార్కును రోల్‌మాడల్‌గా చేస్తాం
### -బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారు
### -ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
### -రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

*పరకాల- ప్రభాతవార్త:*

పేదల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని నూతన మున్సిపాలిటీ భవనంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాషరెడ్డి, ఎంపి కడియం కావ్య కలెక్టర్, ప్రావీణ్యతో కలిసి అమృత్ పథకం-2లో భాగంగా రూ.11.74 కోట్లతో పలు అభివృద్ధి పనులు, రూ. 5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పురపాలక సంఘం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీకి రూ.19 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని, మరో రూ.12వేల కోట్లు త్వరలోనే మంజూరు చేసి త్వరలోనే రైతులందరికీ రుణమాఫిని పూర్తి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుతో ఈ ప్రాంత అభివృద్ధి రూపురేఖలు మారనున్నాయని అన్నారు. రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కొరియా పర్యటనకు వెళ్ళిన ముఖ్యమంత్రి టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి పెద్ద కంపెనీలతో చర్చలు జరపారని, ఆయా సంస్థల ప్రతినిధులు కొద్ది రోజుల్లో ఇక్కడ పర్యటించి టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమలు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వరంగల్, హన్మకొండ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి భూసేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం విలువైన భూములు అనేది వాస్తవమని, ప్రజలకు, రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా పరిహారం అందిస్తామన్నారు. కొనాయమాకుల వద్ద కాకతీయ కెనాల్ మీద లిఫ్టు ఏర్పాటుకు వైఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రూ.114 కోట్లకు పెంచారని పేర్కొన్నారు. 14వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు కొంతవరకు పనులను పూర్తి చేశారని, వాటికి మోటర్లను కొన్నారని, కాని వాటిని కనీసం ట్రై రన్ కూడా చేయలేదన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ఆ లిఫ్టు ఇరిగేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించబోతుందని అన్నారు. పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో భవనం పైపెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకరంగా మారిందని స్థానిక ఎమెమ్మెల్యే అధికారులు చెబుతున్నారని వెంటనే పాత ఆసుపత్రిని తరళించి వైద్య సేవలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాభోయే నెల రోజుల్లోనే ఆసుపత్రి గ్రౌండ్‌లో ఫోర్‌ను పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. మిషన్‌భగీరథకు సంబంధించి సర్వే నిర్వహించగా 51 శాతం మంచి నీరు రావడం లేదని ఆ సర్వేలో తెలిందన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు ఇళ్లకు స్వచ్ఛమైన త్రాగునీటిని తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు దీనిలో భాగంగానే 11 కోట్లకు పైగా నిధులతో పరకాలలో అమృత్ పథకానికి ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మంజూరైన 11 ఓట్ల రూపాయలతో ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు పూర్తి స్థాయి వివరాలతో కూడిన ప్రగి నివేదికతో చేపడితే బాగుంటుందని అన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని వెంటనే వారి పేర్ల జాబితాను అధికారులు రూపొందించి ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ మూడో వారంలో మెగా జాబ్ మేళా నిర్వహింబచోతున్నట్లు తెలిపారు. మెగా జాబ్ మేళాతో టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. వరంగల్ ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ఇంచార్జి మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని పెట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లాను మరింత అభిశృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం హన్మకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య మాట్లాడుతూ నేషనల్ హైవే కోసం పరకాల నియోజకవర్గ పరిధిలో భూసేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. భూములు ఇచ్చిన ఆయా గ్రామాల రైతులకు పరిహారం అందించినట్లు తెలిపారు. మిగతా రైతులకు పరిహారం అందించనున్నట్లు పేర్కొన్నారు. పరిహారం విషయంలో ఆయా గ్రామాల రైతులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రభావం తప్పేవిధంగా పరకాలలో నాలా విస్తరణ పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం పరిధిలో కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, నేషనల్ హైవే ఉన్నాయన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి ఐదు కంపెనీలతో ఎంవోయు అయ్యాయని పేర్కొన్నారు. 52 కంపెనీలతో ఒప్పందాలు కానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి ఎమెమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానాజీవాకడే, పరకాల ఆర్డీవో డా.కే.నారాయణ, మున్సిపాలిటీ కమీషనర్ నరసింహా, తహసీల్దార్లు,ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కరించాలి

టిఎస్ యుటిఎఫ్

*హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగష్టు 18, ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని మోడల్ తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (టియస్ యంయస్టియఫ్) ఆధ్వర్యంలో హనుమకొండలోని టిఎస్యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేశారు. (యుయస్పిసి) సంఘాల మరియు మోడల్ స్కూల్ టీచర్ల రౌండ్ టేబుల్ సమావేశం టి.యస్.యం.యస్.టి.యఫ్. జిల్లా ప్రధాన కారదర్శి నారా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్ల ప్రధాన మోడల్ స్కూల్స్ ప్రారంభించి 12 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ప్రిన్సిపాల్, పిజిటీ, టీజీటీలకు ఒక్కసారి కూడా బదిలీల జరగలేదు. రాష్ట్రంలో సుమారు 17 స్కూల్లలో రెగ్యులర్ స్టాఫ్ లేక హవరీన్ల బేస్ టీచర్లతో స్కూల్లు నడుపుతున్నాయి. కావున ప్రభుత్వం వెంటనే పదోన్నతులతో కూడిన బదిలీలు జరిపించాలి అలాగే బదిళ్లకు అడ్డంకిగా ఉన్న కోర్టు సమస్యల్ని కూడా ప్రభుత్వం పరిష్కరించాలని మోడల్ స్కూల్స్ ను విద్యాశాఖ డైరెక్టరీలో విలీనం చేసి 010 పద్దు ద్వారా వేతనాల్ని ఇవ్వాలి. మోడల్ స్కూల్లో పనిచేస్తు మరణించిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలి. హెల్త్ కార్డులను, మెడికల్ రియంబర్స్ మెంట్ సౌకర్యాన్ని అందించాలి. వివిధ దఫాలుగా నియామకమైన టీచర్లందరికీ నోషనల్ సర్వీస్ కల్పించాలి. ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, పిజిటి, టీజీటీల నియామకాలను చేపట్టాలి. హిందీ పీజీటీ పోస్టని ఏర్పాటు చేయాలి. పీజీటీలను జూనియర్ లెక్చరర్గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి లో టియస్యంయస్టియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదంర్శి, ఎస్.మహేష్, టి.యస్.యు.టి.యఫ్. హనుమకొండ జిల్లా అద్యక్షులు జిల్లా సిహెచ్. రవీందర్ రాజు, టియస్యుటియఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కారనయదర్శులు తాటికాయల కుమార్, సృజన ప్రసాద్, టిపిటియఫ్ హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి జి. సత్యనారాయణ, డిటియఫ్., రాష్ట్ర కౌన్సిలర్ ఎ. రామిరెడ్డి, టియస్యం.యస్.టియఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి అయాజ్ ఖాన్ వెంకటేష్, రాజిరెడ్డి, అశోక్, సౌమ్య, సుఖదలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు వ్యాపారస్తులు ముందుకు రావాలి

-ఎస్సై శ్రావణ్ కుమార్...

-గోపాలపురంలో అవగాహన సదస్సు...



**చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. మండలం లోని గోపాలపురం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై వ్యాపారస్తులు, గ్రామస్తులచే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని తెలిపారు. గ్రామంలో నేరాల నియంత్రణను ఆరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. చిరు వ్యాపారస్తులు, వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, పిసీలు అస్లాం జానీ, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఇన్చార్జ్ ఏకు రవీందర్, గ్రామస్తులు తణుకు శ్రీనివాస్, ఏరుకొండ రఘు, శ్రీరామ్, రాజేందర్, స్వామి, భాస్కర్, రాజేష్, లక్ష్మినారాయణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ డాక్టర్ పై అత్యాచార ఘటనకు నిరసన

*నార్కట్పల్లి, ఆగష్టు 18 ప్రభాతవార్త*

ఆడపిల్లలకు సమాజంలో భద్రత లేదనేది మరోసారి నిరూపితమైంది. చిన్న పిల్లలనుండి కూడా ఎవరూ ఎక్కడా ఉపేక్షించకుండా వారిపై అత్యాచారం జరిపి వారికి మరణ శిక్ష విధిస్తున్న నరరూప రాక్షసులి ౨ కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు.పశ్చిమ బెంగాల్ కోల్కత్తాలో పి.జి.వైద్య వైద్యవిద్యార్ధినిపై జరిగిన అత్యాచార సంఘటనకు నిరసనగా నార్కట్లప్లి మండల కేంద్రంలో వైద్య విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని తమ నిరసన తెలిపారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఘటనకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

*చిట్యాల రూరల్ 18 ప్రభాతవార్త*



తెలంగాణ వీరత్వానికి పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని కౌండిన్య యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె ప్రభాకర్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కౌండిన్య యువజన సంఘం ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బొడిగె బక్కశెట్టితో పాటు సంఘం సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచి ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను ఏకం చేసి పాపన్న పోరాడిన తీరు గొప్పదని అన్నారు. కొన్నేండ్ల క్రితమే వెనకబడిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొఘల్ చక్రవర్తుల ఆరాచక పాలనను ఎదిరించి తానే సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోని తెలుగు జాతి బహుజన చక్రవర్తిగా 21 కోటలు నిర్మించి 30 ఏండ్లు పాలించి ఏడు నెలల పాటు గోల్కొండను ఏలిన సర్వాయి పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షుడు నమ్ముల కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్ గౌడ్, కొయగూర నర్సింహా, బొడిగె అంజయ్య గౌడ్, చెరుకు స్వామి, బొడిగె లక్ష్మయ్య, బత్తుల నర్సింహా, చెరుకు రామలింగం, అంతటి శ్రీనివాస్, నమ్ముల ఆనంద్, నర్సింగ్ వెంకటేశం, అనిల్ గౌడ్, భీమిడి చిన్న వెంకట్రెడ్డి, కత్తుల లింగస్వామి, రత్నం నర్సింహా, గోపగాని నర్సింహా, గోపగాని అంజయ్య, ఊశయ్య, మిద్దెల మధు, బింగి నవీన్, పంతంగి పవన్, బొడిగె అఖిల్, కొయగూర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డి.నాగేశ్వర్రావు సారధ్యంలో ప్రజావాణి కార్యక్రమం

*కేతేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:*

మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గ్రీవెన్స్ సెల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం కేతేపల్లిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు మండల ప్రత్యేక అధికారి డి. నాగేశ్వర్రావు సారధ్యంలో నిర్వహించబడును. అందరూ నేడు ఉదయం 9.30 గంటలకు హాజరు కాగలరని తెలిపారు. గతం వారం వచ్చిన దరఖాస్తులపై రివ్యూ చేయబడును. తదనంతరం మధ్యాహ్నాం 2.30 గంటలకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం ఉన్నదని ఎంపిడివో బి. శ్రీనివాస్ రావు తెలిపారు.

# ములుగు వార్త

## తీజ్ పండుగ ముగింపు కార్యక్రమానికి మంత్రి సీతక్కకు ఆహ్వానం

*ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :*



తీజ్ నిమజ్జనం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, లను ఆదివారం కలిసి తీజ్ నిమజ్జనం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ములుగు బంజార నాయకులు ఆదివారం కలిసి ఆహ్వానం పలికారు. ఆహ్వానం పలికిన వారిలో నాయకులు పోరిక మోహన్ లాల్ నాయక్, అంగోతు రాజు నాయక్, పోరిక సునీల్ కుమార్, కుమార్ పాడియా మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

*గోవిందరావుపేట ప్రభాతవార్త :*

మండలంలోని పసర చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడులను పసర రాంపూర్ సొసైటీ అధ్యక్షుడు జక్కు రాజు, వేణు గౌడ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూర సురేందర్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై సర్దార్ పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని బుర్ర సురేందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్లు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో శిస్తూ కట్టించుకొని, అంచు వేయడమే తప్ప పరిపాలన అంటే ఏంటో తెలియని చీకటి రోజులలో అట్టడుగు వర్గాల బానిస బతుకులలో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని సురేందర్ గౌడ్ అన్నారు. మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకొని అరాచకాలకు పాల్పడుతున్న జమిందార్లు జాగిద్దర్ల పెత్తనాన్ని అణచివేసిన మహనీయుడని బహుజనుల మనుగడకోసం అట్టడుగువర్గాల కోసం కత్తి పట్టిన సర్దార్ సర్వాయి పాపన్న అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు జక్కు నర్సయ్యగౌడ్, జక్కు మొగిళి మరియు బుర్ర శ్రీనివాస్ సీనియర్ గౌడ్, పూజారి నర్సయ్య, బొమ్మగాని శ్రీను, శోభన్, జాని, దోనికల మల్లేష్, కక్కెర్ల శ్రీను, ఆప్పి, మేర్గు సుధాకర్, బుర్ర వెంకన్న, జక్కు రణధీర్, మేర్గు మణికంఠ, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త** మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల శైలేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుడి బాల్యమిత్రులు అతని కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం. రూ. 17వేల నగదును మృతుడి కుమార్తెలు శ్రీజ, శ్రీనిధిలకు అందజేశారు. రానున్న రోజుల్లో మృతుడి కుమార్తెల పైచదువుల నిమిత్తం అండగా ఉంటామని మిత్రులు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి శ్రీశైలం, చింతల కృష్ణ, బోల్ల రాజేందర్, ఆకుల సతీష్, గంగాధరి రాజు, గంపల మధుకర్, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# జంపన్నవాగులో ఇసుక తోడేళ్లు ....?

అడ్డూ అదుపు లేకుండా నడుపుతున్న ఇసుక దందా ..!
వాగునుండి ట్రాక్టర్లతో తరలించి ఒడ్డున డంపింగ్
మేడారం నుండి టిప్పర్లతో పట్టణాలకు రవాణా
పెసా గ్రామ సభ తీర్మాణం లేకుండా ఇసుక తవ్వకాలేమిటి
గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్న రెవెన్యూ అధికారులు
ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్న దళారులు
తుడుందెబ్బ జిల్లా నాయకులు బుద్ద బోయిన రవి





**మేడారం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** మేడారం సమీపంలోని జంపన్నవాగులో ఇసుక నిల్వలపై ఇసుక తోడేళ్లు కన్నేశాయి. అనుమతుల పేరుతో అడ్డూ అదుపు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వాగులో ఇసుక మిషన్‌లతో తోడేస్తూ ట్రాక్టర్‌లలో పోస్తున్నారు. ఈ ఇసుకను వాడు ఒడ్డున రాసులుగా డంపింగ్ చేస్తున్నారు. మేడారం జాతర వల్లే వాగులో ఇసుక జాతర నడస్తుంద. టిప్పర్లతో డంపింగ్ చేసుకొని పట్టణాలకు, నగరాలకు తరలిస్తున్నారు. పెసా గ్రామ సభ తీర్మాణం లేకుండా ఇసుక తవ్వకాలేమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మేడారం, ఊరట్టం గ్రామా ల్లో సెసా కమిటీ సభ్యులం ఉన్నాము. మాకు తెలియకుండా చేస్తున్న ఈ నిర్వాకాన్ని అడ్డుకుంటామని అంటున్నారు. ఇదిలా ఉండగా, రెవెన్యూ అధికారులు సైతం గిరిజనుల అభివృద్ధి కోసమే ఉన్నామని చెబుతూ వాళ్ల సంపదను, వనరులను గిరిజనేతులకు అనుమతులు ఇస్తున్నారని ఆరో పణలు వస్తున్నాయి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున స్వయాన జిల్లా కలెక్టర్ సమావేశంలో గిరిజను అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఆదివాసీల అభివృద్ధి అంటే తాజా వనరులు, సంపదను తరలించుకటకు అను మతులు ఇవ్వడమేనా అని ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. తానే అంటే తందాన అనే చందంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరు అద్దం పడుతుంది. ఇసుక తవ్వకాలకు పర్మిషన్‌లు ఇవ్వడంలో చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. తుడుం దెబ్బ జిల్లా నాయకులు బుద్ద బోయిన రవి జంపన్న వాగును సంద ర్శించారు. ఇసుక తవ్వకాలను చూసిన తరువాత ఈ విషయంపై మాట్లాడారు.

జంపన్న వాగులో ఇసుక తవ్వకాలు గిరిజన చట్టాలకు వ్యతిరేకమని తెలిపారు. అంతే కాకుండా స్థానిక రైతులతో సమావేశం నిర్వహించి అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా గిరిజనులతో మాట్లాడి తవ్వకాలు జరపాలని కోరారు.

# బయ్యక్కపేట విద్యార్థిని పట్టించుకోని కర్లపల్లి హైస్కూల్ నిర్వాహకులు ...!







విద్యుత్‌షాక్ తగిలి సరైన వైద్యం లేక ఇంటికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు
అనారోగ్యంతో మంచంలో ఉన్న విద్యార్థి
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హైస్కూల్ నిర్వాహకులపై చర్యలేవి
ఐటిడిఏ పీవో దృష్టి సారించాలని గిరిజన సంఘాల డిమాండ్

**మేడారం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** గిరిజన హైస్కూల్‌లో చదువుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూటై బయ్యక్క పేట విద్యార్థి అనారోగ్యానికి గురయ్యాడు. వైద్యంకోసం ములుగు ఆస్పత్రిలో అడ్మిట్ అయిన విద్యార్థిని హైస్కూల్ నిర్వాహకులు పట్టి పట్టనట్లుగా చూసి వెళ్లారని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెరుగైన వైద్యం చేయించమని అడిగితే తమకేమీ తెలియదని చెబుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సరైన వైద్యం అందకపోవడంతో తమ కుమారుడిని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇప్పటికీ మంచంలో ఉన్నాడని , ఎడమ చేతికి అయిన గాయం తగ్గలేదని, చేతిలో డబ్బులు లేక ఘోషపడుతున్నామని బోరున విలపించారు. నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న ఆశ్రమ హైస్కూల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాల నాయకులు ఐటిడిఏ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కరెంట్ షాక్ తగిలిన ఆ విద్యార్థి భవిష్యత్ నష్టపోయేనా అని ప్రశ్నిస్తున్నారు. ఐటిడిఏ పీవో స్పందించి బయ్యక్కపేట విద్యార్థిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గిరిజన హైస్కూళ్లలో ఈ సంఘటన వలె మరే స్కూల్ లో జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కర్లపల్లి హైస్కూల్‌లో ఇప్పటికీ కరెంటు తీగలు కిందకు వ్రేలాడుతూ అదే విధంగా ఉండటం నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అద్దం పడుతుందని ఆరోపిస్తున్నారు. ఐటిడిఏ అధికారులు ఇప్పటికి ఆ హైస్కూల్‌ను సందర్శించకపోవడం, జరిగిన సంఘటనపై విచారించక పోవడం దారుణమని ఆరోపణలు వసున్తన్నాయి. ఈ రోజు ఈహైస్కూల్‌లో జరిగింది. ఆ తరువాత మరో హైస్కూల్‌లో జరుగుతుంది. విద్యార్థుల జీవితాలతో పైస్కూల్ నిర్వాహకులు చలగాటం ఆడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# మరిపెడలో సజావుగా సాగుతున్న టిఆర్‌పిఎస్ ఎన్నికలు

–భారీగా పాల్గొన్న పద్మశాలిలు

*మరిపెడ,ఆగస్టు18,ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని స్థానిక రామాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు సజావుగా సాగాయి. ఉదయం 7గంటల నుండి మొదలైన బ్యాలెట్ ఓటింగ్‌లో మొత్తం 300మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా బ్యాలెట్ పేపర్‌తో ప్రజాస్వామ్యబద్ధంగా ఎలాంటి అపోహలు లేకుండా ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునే విధంగా ఈ ఎన్నికలను మొదటిసారి పద్మశాలి సంఘం ప్రవేశ పెట్టిందన్నారు. పద్మశాలి కులవృత్తిలో కొనసాగుతున్న వారు తమ బిడ్డలను చదివించుకునే స్థొమత లేక సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చాలామంది యువత కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రతి మండలంలో ఒక టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు డి.శ్రీనివాస్, నాయకులు లక్ష్మినారాయణ, శ్రీనివాస్, సతీష్, వెంకటేశ్వర్లు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# 24న హనుమాన్ ఆలయంలో ఏకాం

*కాటారం, ఆగస్టు 18, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలోని కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 24 శనివారం రోజున ఉదయం 8 గంటలకు ఏకాం కార్యక్రమము ప్రారంభించడం జరుగుతుందని ఆలయ కమిటీ, ఆలయ పురోహితులు నిఖిల్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష పరులు, భుక్తులు అందరూ హాజరై కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

కార్పొరేటర్ గండె కల్పన నవీన్



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రేటర్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్‌లో సనాతన ధర్మానికి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన పండగలు.. స్థానిక ప్రజలే తమ బంధువులుగా భావించే స్థానిక బిజెపి కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ప్రతి పండగకు తమ వంతు సహాయాన్ని ప్రజలకు అందించి వారి ప్రత్యేకతను చాటుకుంటారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతిరూపమైన రక్షాబంధన్ పండగ సందర్భంగా ఆదివారం ఇంటింటికీ రాఖీలతోపాటు మిఠాయిలు పంపిణీ చేసి మహిళలకు, స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, డివిజన్ అధ్యక్షులు రాముని సుమన్, కొత్తపెల్లి రాజేష్, శంకర్ సింగ్, శిల్ప, కార్తీక్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌమితా దేబ్‌నాథ్ ఘటన తీవ్రంగా కలచివేసింది

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**కొల్‌కత్తాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రి వైద్యురాలు మౌమితా దేబ్‌నాథ్ ఘటన తీవ్రంగా కలచి వేసిందని ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి నేడొక ప్రకటనలో తెలిపారు. సభ్య సమాజం తలందించుకునే ఘటన అన్న మేయర్, దేశమంతా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. మౌమితా దేబ్‌నాథ్ అత్యాచారం చేసి దారుణంగా హత్య చేయడం వెనుక ఉన్న నేరస్తులను కఠినంగా శిక్షించి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను రక్షించే గౌరవ ప్రదమైన వైద్య వృత్తిలో కొనసాగుతున్న మౌమితా దేబ్‌నాథ్‌పై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధకరమని అన్నారు. దేశంలో ప్రతి మహిళకు అన్ని విధాలుగా రక్షణ చర్యలకోసం ప్రభుత్వాలు మరింత కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు. మౌమిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని మేయర్ ప్రార్థించారు.

# దాడిచేసిన వ్యక్తిపై కేసు

**భీమదేవరపల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త :**

గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిపై దాడి చేసినందుకు కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నిన్నటి రోజున గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోల సుమలత (35)ను అదే గ్రామానికి చెందిన గూళ్ల రాజు తనపై ఉన్న కేసుపై సాక్ష్యం చెబితే చంపుతానని బెదిరిపుల గురిచేస్తూ అర్ధరాత్రి ఇంటిలోకి చొరబడి సుమలత భర్త అయిన పోచయ్యను నిందితుడు నెట్టివేసి గొడ్డలితో దాడి చేయబోగా తన కొడుకు కోల వెంకటేష్ అడ్డు రావడంతో గొడ్డలువేటు వెంకటేష్ తల వెనుక వైపు తీవ్రగాయం కావడంతో సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి బాబు తెలిపారు.

# నర్సంపేట అభివృద్ధికి కాంగ్రెస్ అడ్డుకాలు

## 50 కోట్ల నిధులు వెనక్కు.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

రాజకీయ కుట్రలో భాగంగా నర్సంపేట అభివృద్ధి నిధులను వెనక్కి మళ్లింపుపై ప్రజల్లో చర్చపెడుతామని ఇది నర్సంపేట అభివృదనిధకి గొడ్డలిపెట్టు అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలి.ఒక ప్రభుత్వం తెచ్చిన మంచి కార్యక్రమాలను మరో ప్రభుత్వం కొనసాగించాలి. నర్సంపేట అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఎస్‌డీఎఫ్ నిధుల నుండి 50 కోట్ల నిధులు తీసుకువస్తే వాటిని రద్దు చేసింది నేటి కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రాజకీయ కుట్రతో తాము తీసుకువచ్చిన పనులను చేయుట ఇష్టం లేక గత 11 నెలలుగా పనులు జరపకపోవడంతో నిధులు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నియోజకవర్గానికి నిధులు తెస్తే ఉన్న నిధులను ఉపయోగించకపోగా నిధులను ఆపమని ప్రభుత్వానికి హుకుం జారీ చేసిన అసమర్ధ ఎమ్మెల్యే వల్ల ఈ నిధులు వెనక్కు వెల్లాయన్నారు. నా హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ఒప్పించి మెప్పించి మూడు జీవోల ద్వారా సుమారు 50 కోట్ల నిధులను తీసుకువచ్చాం. ఎస్‌డీఎఫ్ 2023-24, జీవో- 369 ద్వారా 187 పనుల కోసం 7 కోట్ల 22లక్షల నిధులు తీసుకొచ్చామన్నారు. ఎస్‌డీఎఫ్ 2023-2024, ప్రోక్ నెంబర్ 384 ద్వారా 533 పనుల నిమిత్తం 17 కోట్ల నిదులను తీసుకురావటం జరిగిందన్నారు. పై నిధులతో 2 కోట్ల 20లక్షలతో నల్లబెల్లి, నెక్కొండ, ఖానాపురం, చెన్నారావుపేటలో సెంట్రల్ లైటింగ్ కోసం 16కోట్ల 75లక్షలు నియోజకవర్గంలో 102 మహిళా సంఘాల భవనాలు, 7కోట్ల 22లక్షల నిధులు నియోజకవర్గంలోని 187 మసీదులు, చర్చ్‌లు, దేవాలయ అభివృద్ధి కోసం, అంతేకాకుండా 17 కోట్ల నిధులు నియోజకవర్గంలోని 179 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో 24 వార్డుల అభిశృద్ధికి సంబంధించిన సీసీ రోడ్లు, అన్ని కుల సంగాల కమ్యూనిటీ హాల్స్, త్రాగునీటి వసతి, రైతు వేదికలు, పాఠశాలలు అభివృద్ధి పనుల కోసం 43 కోట్ల 17 నిధులు, 827 రకాల అభివృద్ధి పనుల కోసం తీసుకురావడం జరిగింది. సుమారు 50 కోట్ల నిధులను తీసుకువస్తే వాటిని వినియోగించకుండా కుట్ర కోణంతో వెనక్కి పంపి నర్సంపేట అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కేసిఆర్ ప్రభుత్వం 2023-2024 బడ్జెట్ ఆమోదించిన ఎస్‌డీఎఫ్ నిధుల నుండే తాను 3 జీవోల ద్వారా 50 కోట్ల నిధులు తీసుకొస్తే వాటిని రద్దు చేసారు. అదే బడ్జెట్ నిధుల నుండి కొత్తగా వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలకు 10 కోట్ల రూపాయలు ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయిస్తే అవి ఎలా చెల్లుబాటు అయ్యాయో కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు సమాదానం చెప్పాలన్నారు. పది కోట్ల నిధుల కోసం మంజూరై ఉన్న 50 కోట్ల నిధులను వెనక్కి వెల్లేలా చేసిన ఘనుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇదేం పాలన, ఇది అవగాహన రాహిత్యం కదా ప్రజలు ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి దగ్గరకెల్లి నిధులు తెచ్చే దమ్ములేని నాయకులు వచ్చిన నిధులను వెనక్కి పంపిస్తారా..? ప్రజా ప్రబుత్వం, మార్పు అంటూ నర్సంపేట ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధిని వెనక్కి తీసుకెల్లె కుట్రలు పన్నుతారా ఇది ముమ్మాటికి ఆక్షేపణీయం. నర్సంపేట ప్రజలు విజ్ఞులు ఒక్కసారి ఆలోచించాలి. మా హయాంలో అత్యధిక నిధులని తీసుకువచ్చా.ం అద్భుతమైన అభివృద్ధి చేసాం. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా తాను తెచ్చిన నిధులను అభివృద్ధి ప్రాజెక్టులను వెనక్కి పంపిస్తున్నారు. రాజకీయ కుట్రలో భాగంగా నర్సంపేట అభివృద్ధి అడ్డుకట్ట వేయటం అభివృద్ధిని కాంక్షించే నర్సంపేట ప్రజలను మోసం చేయటమే అవుతుంది. మీ అసమర్ధతకు ఖచ్చితంగా కాలం ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన జీవోలను అభివృద్ధి పనుల వివరాలను ప్రజలు ముందుంచుతున్నాం. మంజూరై ఉన్నప్పటికి అభివృద్ధి నిధులను వెనక్కి మల్లించి రద్దు చేసిన ప్రభుత్వాన్ని కుట్రకు తెరతీసిన ఎమ్మెల్యేను ఏ గ్రామానికి ఆ గ్రామాన నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మంత్రి సీతక్కను కలసిన రమేష్‌నాయక్



**మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి సీతక్కను ఎల్‌హెచ్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆదివారం ములుగు మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్‌నాయక్‌కు రాఖి కట్టారు. అనంతరం మహబూబాబాద్ శివారు శనిగపురం వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను భూములను హైకోర్టు ఆదేశాల మేరకు సర్వే చేయించాలని మంత్రిని కోరారు. ఐటిడిఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు ఇప్పించాలన్నారు. జిల్లాలో యూనివర్సిటి పిజి కాలేజి కొరకు 12ఏకరాల భూమిని కేటాయించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని మంత్రిని కోరారు.

# సర్వాయిపాపన్నగౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఆదివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరుగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో అతిసామాన్య గౌడ కుటుంబంలో జన్మించినా శిస్తు వసూళ్లలో ప్రజలను పెడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి అన్ని వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి నిజాం ప్రభుత్వాన్ని ఎదురొడ్డి పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ మహా యోధుడని కీర్తించారు. పాపన్నగౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పోరాటయోధుని జీవిత చరిత్రను పాఠ్యాంశంగా విద్యార్థులకు బోధిస్తూ సమాజ హితం కోరిన పాపన్నగౌడ్ లక్షనాలను, ఆదర్శ భావాలను నేటితరం పుణికి పుచ్చుకునేలా కృషిచేయాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ 17వ శతాబ్ధ కాలానికి చెందిన పాపన్నగౌడ్ స్వేచ్ఛ, సమానత్వం వంటి ఉన్నత ఆశయాలతో ఈ గడ్డపై జన్మించడం మనందరికి గర్వకారణమన్నారు. పాపన్నగౌడ్ జీవన ప్రయాణం పూర్తిగా వైవిధ్య భరితమన్నారు. అంతకుముందు సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్‌ను స్మరిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథులు పాడిన పాటలను అలరింపచేశాయి. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి రవీందర్, రాష్ట్ర , జిల్లాగౌడసంఘం నాయకులతోపాటు ఇతర వర్గాల నాయకులు పాల్గొన్నారు.



# రామ భక్తిని చాటిన భక్తులు

## జై శ్రీరామ్ నినాదంతో విస్తృత ప్రచారం

## జై శ్రీరామ్ వాహన స్టిక్కర్ల పంపిణీ

**ఏటూర్‌నాగారం, ఆగస్టు18, ప్రభాతవార్త :**

జై శ్రీరామ్ నినాదం ప్రతి ఒక్కరిలో నింపాలనే భావంతో మండల కేంద్రానికి చెందిన తాడూరి రఘు, దీన బాంధవస్వామి,గాదె లించారి, కత్తెర శ్రీనివాస్‌లు జై శ్రీరామ్ నినాదంతో ఉన్న 1000 వాహన స్టిక్కర్లను భక్తులకు అందజేసి రామ భక్తిని చాటుకున్నారు. స్థానిక శ్రీ సీతారామచ చంద్రస్వామివారి ఆలయంలో ఆదివారం ర్వహించిన కార్యక్రమంలో కుల ప్రముఖల చేతుల మీదుగా జై శ్రీరామ్ నినాదం ఉన్న 1000 వాహన స్టిక్కర్లను భక్తులకు అందజేసి రామభక్తిని చాటుకున్నారు. ప్రతిపల్లెకు రామ నామం చేరవేయాలనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలవాల శ్రీనివాస్, నూక ప్రభాకర్, కోడి వెంకట్, ( పవీణ్, సూర్యనారాయణ శర్మ, విఘ్నేష్, రాజేష్, ఇంద్రకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా రక్షా బంధన్ వేడుకలు :**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా హిందూ పరిషత్ విభాగ్ ప్రచారక్ ఆధ్వర్యంలో ఆదివారం రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హిందూ పరిషత్ విభాగ్ ప్రచారక్ కర్త విఘ్నేష్ పాల్గొని మాట్లాడుతూ రక్షా బంధన్ అందరికీ రక్ష అని సోదర భావాన్ని పెంపొదిస్తుందని ఆయన అన్నారు. హిందువులంతా ఏకమై మన సాంప్రదాయలను, సంస్కృతిని కాపాడుకోవాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రక్షా బంధన్ కట్టించుకొని రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ధర్నాకు పిలుపునిచ్చిన రైతులు

## మద్దతుగా నిలిచిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**దేవరుప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు ధర్నాకు పిలుపునివ్వగా రైతులకు మద్దతుగా మాజీ మంత్రి ఎర్రెబెల్లి దయాకర్‌రావు నిలిచారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని రైతులు తమకు రుణమాఫీ కాలేదని ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు విన్నవించుకోగా తాను రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, మొదట రైతు రుణమాఫీకి 49,500కోట్లు అవసరం అనిచెప్పి, తిరిగి మాట మార్చి కేబినెట్లో 31వేల కోట్లు సరిపోతాయని చెప్పి మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26వేల కోట్లు మాత్రమేనని, ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17వేల కోట్లు మాత్రమేనని, ఈవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాటమార్చి రైతులను మోసం చేస్తుందని, రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమపార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అలాగే ఈ సందర్భంగా రైతులు పిలుపునిచ్చినటువంటి ధర్నాకు తాను మద్దతు తెలుపుతున్నానని, ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులపట్ల చిన్నచూపు చూస్తూనే ఉందని, పాలకుర్తి నియోజకవర్గంలో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీచేసి అలాగే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, యూత్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదారం సొసైటీ యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలింపు



నడికూడ,ప్రభాతవార్త:
ప్రభుత్వం రైతులకు నాణ్యమైన యూరియాను అధిక ధరలకు కాకుండా ప్రభుత్వ నిర్దేశిత ధరలకు రైతులకు అందించేందుకు సహకార సంఘాలకు అందిస్తుంది.సహకార సంఘాల నుండి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్టుగా తెలుస్తున్న సమాచారం. రైతులకు అందించవలసిన యూరియా బస్తాలను మాదారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాపుకు అక్రమంగా తరలించడం పలు విమర్శలకు వెల్లువెత్తున్నాయి.సహకార సంఘాల నుండి యూరియా బస్తాలను ఫర్టిలైజర్ షాపులకు తరలించడంపై పలువురు రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఒక యూరియా బస్తా 260 రూపాయలకు రైతులకు అందిస్తుండగా ఫర్టిలైజర్ షాపుల్లో కొందరు 300 నుండి 320 రూపాయల వరకు రైతులకు అమ్మకాలు సాగిస్తున్నట్టు సమాచారం.ఫర్టిలైజర్ షాపుల్లో ప్రతీ ఎరువు కొనుగోలుపై తప్పనిసరిగా రైతు ఆదార్‌తో బిల్లు నమోదు చేయాలనే నిబందన ఉన్నప్పటికీ గ్రామాల్లో ఎక్కడా అమలు కావడం లేదు.వ్యవసాయశాఖ అధికారులు నెలవారిగా మామూళ్ల తీసుకొని షాపులలో తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు వినపడుతున్నాయి.అయితే సహకార సంఘాల నుండి యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలించి బిల్లులు లేకుండా కొందరు వ్యాపారులు అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నటికీ సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా బ్లాక్ మార్కెట్‌కు తరలించిన యూరియాపై అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎమ్మార్పీ రేటుకే ఎరువులు అమ్మాలి - రైతు రాష్ట్ర నాయకులు వరికెల కిషన్‌రావు(నర్సక్కపల్లి గ్రామం)**

రైతులకు ఎరువులను ఎమ్మార్పీ రేటుకే అందించాలని రైతు సంక్షేమ రాష్ట్ర నాయకుడు వరికెల కిషన్‌రావు అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు అందించాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ ఫర్టిలైజర్ షాపుల్లో రైతులకు అధిక ధరకు అమ్మకాలు చేయడంతో రైతు నిలువు దోపిడికి గురవుతున్నారని అన్నారు.సహకార సంఘాల నుండి ఎరువులు బ్లాక్ మార్కెట్ తరలకుండా అధికారులు చర్యలు తీసుకొని రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధరలకే దొరికేలా చూడాలని ఆయన అన్నారు.




# మల్లన్నస్వామికి రథం బహూకరణ



ఐనవోలు,ప్రభాతవార్త
ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామివారికి గీసుకొండ వాస్తవ్యులు దాత తాటికొండ మల్లేశం దంపతులు రథాన్ని బహూకరించినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. మూడు నెలల కాలపరిమితితో సుమారు పదిమంది వర్కర్స్‌తో స్వయంగా తయారు చేయించి రథాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్బంగా దాత మల్లేశం దంపతులకు స్వామివారి చిత్రపటం అందించి శేషవస్త్రాలతో అర్చక స్వాముల ఆశీర్వచనలతో ఆలయ సాంప్రదాయం ప్రకారం వారిని సత్కరించారు.రథం ముట్టినట్లుగా ఆలయం నుండి దాతకి రసీదు అందించారు.కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,ఐనవోలు మధుకర్‌శర్మ,జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్,అర్చక బృందం,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు మార్నేని పరామర్శ



ఐనవోలు,ప్రభాతవార్త
మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మజ్జిగ రంజిత్,మజ్జిగ వెంకటనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరే టివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పార్దివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆడెపు దయకర్,మాజీ ఎంపీటీసీ కద్దూరి రాజు,నాయకులు మునిగాల సమ్మయ్య ఉన్నారు.

# విజ్ఞానం కన్నా క్రమశిక్షణ మిన్న

## ఉత్సాహంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా 4 కె రన్

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉండేందుకు విద్యార్థులు, యువతను జాగృత పరిచేందుకు వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోర్ కె రన్ ఉత్సాహంగా సాగింది. యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పద్ధార్థాలకు దూరంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు సూచించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు 4కె పరుగును నిర్వహించడం జరిగింది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు స్థానిక యువతి, యువకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తోపాటు, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా॥ సత్యశారద, ప్రావీణ్య, ఎన్‌పిడిసిఎల్, ఛైర్మన్ వరుణ్ రెడ్డితోపాటు జబర్దస్త్ ఫేం అదిరే అభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ముఖ్య అతిథులచేత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞచేసారు. అనంతరం వరంగల్ పోలీస్ పరేడ్ నుండి ప్రారంభమైన 4కె పరుగును ముఖ్య అతిథులు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. పోలీసు కమిషనరేట్ కార్యాలయము నుండి ప్రారంభమైన ఈ పరుగును అదాలత్ సెంటర్ వరకు తిరిగి అక్కడి నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ వరకు కొనసాగింది. చివరగా ఈ పరుగులో యువతి, యువకుల విభాగాల్లో మొదటగా వచ్చిన ముగ్గురికి ముఖ్య అతిథుల చేతులమీదుగా నగదు పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ పరుగులో పాల్గొన్న విద్యార్థులు, యువతి యువకులను ఉద్దేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా యువత ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ పరుగును ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందని, డ్రగ్స్ ఫ్రీ కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుయితే మత్తుపదార్థాలకు దూరం ఉండాలని, మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల నుండి దూరం చేసేందుకు మనందరం ప్రయత్నించాలని హనుమకొండ కలెక్టర్ తెలిపారు. ఎన్‌పిడిసిఎల్ ఛైర్మన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్‌తోపాటు ఏసిపిలు కే.దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, తిరుపతి, తిరుమల్ ఇన్స్‌పెక్టర్లు, ఆర్.ఐ.లు, పోలీస్ జాగృతి కళాబృందంతోపాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# కలకత్తాలో మెడికోను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**గెజిటెడ్ ప్రధానాపాధ్యాయుల ఖాళీల్లో పదోన్నతులను వెంటనే చేపట్టాలి.**
**కె.జి.బి.వి., యు.ఆర్., యస్. 317 మ్యుచవల్ ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్ విడుదల చేయాలి... టిపిటిఎఫ్ రాష్ట్ర జిల్లా కమిటీ డిమాండ్.**

**హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :**
ఆదివారం టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేశర్వర్లు అధ్యక్షతన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ కలకత్తాలో మెడికోను అత్యాచారం చేసి దారుణంగా హత్యచేయాడాన్ని తీవ్రంగా రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమ, మంగళవారాల్లో నిరసన ప్రదర్శనలకు జిల్లా కమిటీ పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. జోన్ 1 మరియు 2లో ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో వెంటనే పదోన్నతులు చేపట్టాలని. గెజిటెడ్ పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలతో పాటు ఉద్యోగ విరమణ వలన ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు ఇచ్చి యస్.జి.టి.లకు న్యాయం చేయాలని, కోర్టు కేసను సత్వర పరిష్కరించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులు విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే కె.జి.బి.వి. మరియు 317 మ్యూచవల్ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెగ్యులర్ జీతాలను, డిఏలను అనేక రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపిటియఫ్ జిల్లా కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి పూజారి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు జె.స్వామి, ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# వైద్య విద్యార్ధిని నిందితులను ఉరితీయాలి : మాచర్ల

**భీమదేవరపల్లి, ఆగష్టు 18, ప్రభాతవవార్త :**
కలకత్తా వైద్య విద్యార్ధిని అత్యాచార నిందుతులను బహిరంగంగా ఉరితీయాలని హనుమకొండ జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ అగ్రహించారు. ఆదివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఉండి వైద్య విద్యార్ధి హత్య, అత్యాచార నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలను తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు ఇండియా కూటమిలో ఉన్న



కాంగ్రెస్ పార్టీతో సహా పలు పార్టీలు ఈ దుర్ఘటనపై స్పందించకపోవడం హాస్యాస్పదమని ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తా దుర్ఘటనపై కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సిబిఐ దర్యాప్తు చేపట్టడంతో మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నిందితులను దేశంలో మరొక దుర్ఘటన జరగకుండా కఠినమైన శిక్షలను చట్టంలో రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన శ్రీకాంత్‌గౌడ్



**దేవరుప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో గీతకార్మికులు, గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుజన చక్రవర్తి సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, పల్లా సుందర్‌రాంరెడ్డి, ఏల సోమ సుందర్, బస్వ మల్లేశం తదితరులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ 350ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠ యోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ముఖ్యంగా తెలుగుగడ్డపై తిరుగుబాటు చేసి 33కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటుచేసి గోల్కొండ కోటను ఆరునెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరుడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ఆదేశాల మేరకు సర్వాయిపాపన్నగౌడ్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడంతోపాటు చారిత్రక ట్యాంక్‌బండ్‌పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరుపున ఏర్పాటుచేయడానికి అనుమతి ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రంలో అన్నికులాలకు, మతాలకు,వృత్తుల ప్రోత్సాహానికి అనేక చర్యలు చేపట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ గౌడనాయకులు బస్వ వెంకన్న, బస్వ రమేష్, బస్వ సోమయ్య, బస్వ జహంగీర్, పగిడిపల్లి సతీష్, బస్వ సతీష్, పెద్ది యాకన్న, మాటూరి సత్తయ్య, బస్వ సత్తయ్య, బస్వనర్సయ్య, కొండయ్య, కిష్టయ్య, ప్రభాకర్, నర్సయ్య, సుధాకర్, సమ్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయిపాపన్న జయంతి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో బహుజన విప్లవ నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలు ఆదివారం మండల గౌడ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మాటూరి యాకయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు విస్నూరు ఆధవర్యంలో సర్దార్ సర్వాయిపపాన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయిపాపన్న కలలుకన్న బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహాన్ని నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్‌గౌడ్, మాజీసర్పంచ్ ఎఫ్ఎస్సీఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణుగౌడ్, బ్లాక్ కాంగ్రెసన అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గౌడ జన హక్కుల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మూల వెంకటేశ్వర్లుగౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్‌గౌడ్, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, గూడ దామోదర్‌గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పోశాల వెంకన్నగౌడ్, జిల్లా కార్యదర్శి నలమాస రమేష్‌గౌడ్, గౌడజనహక్కుల సమితి మండల అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్నగౌడ్, మాజీ ఎంపీటీసీలు కమ్మగాని పరమేశ్వర్, బొమ్మగాని మానస, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

**పాలకుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలో నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజాసంక్షేమమే పరమావధిగా సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి మన్ననలు పొందిన కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని రాజీవ చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పాల్గొని కేక్ కట్‌చేసి ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మండల కేంద్రంలోగల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ దేవస్థానం చైర్మన్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర



నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ, తొర్రూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు ప్రసాద్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దికృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు

**దేవరుప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, పాక్స్ డైరెక్టర్ పెద్దికృష్ణమూర్తి గౌడ్ మాతృమూర్తి లచ్చుమ్మ మరణించగా ఆదివారం మన్‌పహాడ్ గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృష్ణమూర్తి ఇంటికి వెళ్లి లచ్చుమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మన్‌పహాడ్ గ్రామపార్టీ అధ్యక్షుడు జోగు యాకన్న, నాయకులు చీకటి యాకన్న, దావుల యాకన్న, చీకటి యాదయ్య, కడారి వీరమల్లయ్య, బీసు యాదయ్య, సీత మల్లేశ్, జోగు మల్లయ్య, మొలుగూరి యాదయ్య, సీతశేఖర్, దావుల రామయ్య, జోగు ఉప్పెన్న, నాంచారి నరేష్, వెర్రి సోమయ్య, సోలిపురం సుధాకర్, కండే అంజయ్య, వేల్పుల కృష్ణ, వేల్పుగొండ పవన్, చింతకింది యాదయ్య, కడారి శేఖర్‌పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి

**పాలకుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీమయ్య కుమార్తె వివాహం మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో జరగగా ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, వల్మిడి మాజీ సర్పంచ్ కత్తిసైదులు తదితరులు పాల్గొన్నారు.




## చేనేత - టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో ప్రవేశానికి ఆహ్వానం

**జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**
చేనేత, టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో మూడుసంవత్సరాల కోర్సుకు ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు పి.చౌడేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంజూరైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) హైదరాబాద్ లో మొదటి సంవత్సరం (2024-25)కు గాను 60సీట్లకు చేనేత-టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో మూడుసంవత్సరాల కోర్సుకు ప్రవేశంకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండవలెనని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 31వరకు పూర్తి చేసి దరఖాస్తులను కమిషనర్ (చేనేత:జౌళి) శాఖ కార్యాలయం, చేనేత భవనం, 3వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్-500001. లేదా సహాయ సంచాలకులు (చేనేత: జౌళి) శాఖ కార్యాలయం, జనగామ-506167 వారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు దరఖాస్తు పొందుటకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, మరిన్ని వివరాలకు ఓఎస్‌డీ హిమజాకుమార్ సెల్: 9030079242 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

**తరిగొప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని తరిగొప్పుల మండలకేంనరదంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని కేజీకెఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లిపోచయ్య, జిల్లా నాయ కులు కంకటి రాజయ్య,జొన్నగోని శ్రీనివాస్, గౌడ కులస్తులు బహుజనులు ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయిపాపన్నగౌడ్ రాచరిక పాలనను అంతం చేసేందుకు బహుజన రాజ్యం స్థాపించేందుకు అనేక కులసంఘాలను సమన్వయ పర్చుకుంటూ తొలి బహుజన రాజ్యం స్థాపించేందుకు అనేక కులసంఘాలను సమన్వయ పర్చుకుంటూ తొలి బహుజన విప్లవ వీరుడుగా పేరుగాన్చాడని, గోల్కొండ కోటను ఏలిన చక్రవర్తిగా ఆయన పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శనీయుడని కొనియాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరుపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాగిరి మల్లయ్య, పరశురాములు, వెంకటేశ్వర్లు, చిలువేరు లింగం, దామెర ప్రభుదాస్, నేతుల సత్తయ్య, రాజ్‌కుమార్, వినేష్, అశోక్, ఉమేష్, విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, మండల మహిళా నాయకురాళ్లు, యూత్‌నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంజీవని అనాధ ఆశ్రమంలో ఘనంగా జననేత దొంతి జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

మన ప్రియతమ నాయకులు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద పెన్నిధి జనహృదయ నేత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్ ఆధ్వర్యంలో సంజీవని ఆశ్రమయంలో పండ్ల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ పండ్ల పంపిణి కార్యక్రమాన్ని ఆశ్రమ పిల్లలకు పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ఈడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంకీస మధన్‌గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్‌బాయ్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అయూబ్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, మాజీ వార్డు సభ్యులు కొయ్యడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**లక్నెపల్లిలో....**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పట్టణ పరిధిలోని లక్నెపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్‌కుమార్, లక్నెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐలోని అశోక్, నర్సంపేట మండల యూత్ కార్యదర్శి సూదుల మహేందర్, లక్నెపల్లి యూత్ అధ్యక్షుడు గొడిశాల సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కమతం వీరభద్రయ్య, కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండల ప్రజల పక్షాన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మదుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ సర్పంచ్ జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, భద్రునాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కెంచ కుమారస్వామి, కుండె కుమారస్వామి, జోరు వీరయ్య, కర్ణాకర్, భూక్య సురేష్, కూస సుదర్శన్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, ఆయా మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్ తదితరులు పాల్గొన్నారు.

**-అమీనాబాద్‌లో....**

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మాజీ సర్పంచ్‌లు జాటోతు స్వామినాయక్, కిషన్‌నాయక్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ సర్పంచ్‌లు బండి బాలరాజు, రామచంద్రనాయక్, మాజీ ఎంపిటిసి భద్రునాయక్, మాజీ ఉప సర్పంచ్ లింగుస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవినాయక్, హనుమానాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఓబీసీ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, చల్ల శ్రీపాల్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు రామారపు శిరీష, హనుమాన్ టెంపుల్ చైర్మన్ బెజ్జంకి వెంకన్న, మండల నాయకులు సంపంగి వెంకన్న, వడ్డె సంతోష్, ఫక్రుద్దీన్, బాష, సంఘ వీరన్న, రేగుల ఐలయ్య, తాల్లపల్లి చెన్నకేశములు గడ్డం ఆనందం, శ్రీనివాస్, తాళ్ళపల్లి భాస్కర్, ఎండి. అఫ్జల్, ఎస్కే యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.







# పశ్చిమ బెంగాల్ ఘటనకు నిరసనగా కొవ్వత్తుల ర్యాలీ

నల్లబెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఇటీవల పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఓ జూనియర్ మహిళా డాక్టర్‌పై కిరాతకంగా హత్యాచారం జరిపి ఆపై హత్య చేసిన నింధితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆ అభ్యాగురాలి ఆత్మకు శాంతిచూకూరాలని కోరుతూ మండల కేంద్రంలో హిందు ధర్మిక సేనా ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా బస్టాండు కూడలి నుండి కొవ్వత్తుల ర్యాలీ ప్రారంభించి పట్టణంలోని పురవీదులలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇటు పశ్చిమబెంగాల్‌లో మహిళలపై అత్యాచారం, మన పొరుగు దేశమైన బంగ్లాదేష్‌లో హిందువులపై హింసాకాండ, హిందు మహిళలపై అత్యాచారం, ఆపై హత్యలు చేసి అఘాయిత్యాలకు పాల్పడడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేష్ ప్రభుత్వం వెంటనే హిందువులపై దాడి చేసి హత్యలకు కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళా వైద్యురాలిపై హత్యాచారం చేసి ఆపై హత్య చేసిన వ్యక్తులను బహిర్గతంగా ఉరితీయాలని అక్కడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారిగా హిందుధార్మక సేనా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్త మార్కెండేయ, బచ్చు కిరణ్, సట్ల శ్రీనివాస్, తడుక అశోక్, గోనెల నరహరి, నాగవెల్లి శ్రీనివాస్, వైనాల వీరస్వామి, బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రేవూరి నరసింహారెడ్డి, పురం సతీష్, మురికి మనోహర్, రామిని వెంకటేష్, తడుక వినయ్, కడియాల విజయ్, సుధగాని ప్రమోద్, సట్ల చందు, మోటూరి హరీష్, కామగాని దిలీప్, హిందూ బంధువులు పాల్గొన్నారు.





# మహిళా డాక్టర్‌కి రక్షణ కల్పించలేని ప్రభుత్వం

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఒక మహిళా డాక్టర్‌కి రక్షణ కల్పించలేని ప్రభుత్వం సామాన్య మహిళలకు




ఏ విధంగా రక్షణ కల్పిస్తారని డాక్టర్ మౌమీతపై అత్యాచారం చేసిన దుండగులను ఉరిశిక్ష విధించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో పశ్చిమ బెంగాల్ కలకత్తాలోని ఆర్‌జికార్ మెడికల్ కాలేజిలో 9వ తేదిన దుండగులు జూనియర్ డాక్టర్ మౌమీతపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా సిపిఐ నర్సంపేట మండల సమితి ఏఐఎఫ్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట హిందు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణ కాండకు నిరసనగా హిందు సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సంపేట గెస్ట్ హౌస్ నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్‌లో మానవహారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో హిందు సంఘాల ఐక్యవేదిక నర్సంపేట అధ్యక్షులు పంజాల వెంకట్, ఆర్ఎస్ఎస్ సంఘచాల్, మోతె సమ్మిరెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌లకు



వ్యతిరేకంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం పోరాటం మొదలై సుప్రీం కోర్టు రద్దు చేసినప్పటికి అక్కడి ముస్లిం అల్లరి మూకలు, మైనారిటీ లైనటువంటి హిందువుల ఇల్లపై దాడులకు తెగపడి ఆస్తులను లూటి చేసి తగలపెట్టి మహిళలను హత్యాచారం చేస్తు ఎంతో మంది హిందువలను హత్య చేసారని కావున ప్రపంచ దేశాలలోని హిందువులందరు ఏకమై ఇలాంటి దాడులను కండించాలని ఇలాంటివి పునరావృతం కాకూడదని బంగ్లాదేశ్ ముస్లిం అల్లరి మూకలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందు సంఘాల అధ్యక్షులు తవుట్ రమేషన, చిప్ప భీమ్‌రాజు, రేణుక, మల్యాల రవి, కృష్ణ మోహన్, మేరుగు శోభన్, మల్యాల వంశీకృష్ణ, రంగనాథ్ స్వామి, గజ్జల దేవేందర్, వసంతరావు, వేల్పుల శ్రీధర్, కమ్మంపాటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును సన్మానించిన మార్కెట్ చైర్మన్

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ కమిటీ నర్సంపేట నందు కొత్త మక్కలు అమ్మకానికి వచ్చిన రైతు చిన్నాల సాంబయ్యను మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ సన్మానించారు. నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు 40 బస్తాలు ధర 2601గా పరమేశ్వరి ట్రేడింగ్ కంపెనీ మణికంఠ ట్రేడర్స్ ఖరీదుదారులు కొనడం జరిగింది. ఈ సీజన్‌లో మొట్టమొదటిగా మక్కలు అమ్మకానికి వచ్చిన రైతుకి మంచి ధర లభించినందున సదరు రైతు సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, అడ్డి వ్యాపారులు, ఖరీదుదారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోరాటం చేసింది. మేము...

**బిచ్చగాళ్ళ జోలలు గుంజుకునే వ్యక్తి బిజెపి మండల అధ్యక్షులు...**

**అధారాలతో సహా నిరూపించడానికి నేను సిద్ధం...**

**రావడానికి బిజెపి జిల్లా నాయకులు సిద్ధమా....**

*టేకుమట్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీయే కేసులయింది మా పైనే అని మీకు తెలియదా బిజెపి నాయకులారా, గత టిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే నేషనల్ గ్రీన్ ట్రిబినల్‌లో కేస్ కొట్లాడి గెలవడంలో మాదే కీలక పాత్ర అని మీకు తెలియదా బిజెపి మండల అధ్యక్ష మీకు ఒకటే తెలుసు బిచ్చగాళ్ళ జోలలు గుంజుకునే మనసత్వం గ్రామ శాఖ అధ్యక్షునికి కూడా పనికి రావని ఓ నాయకుని బిజెపి మండల అధ్యక్షులుగా చేసి వసూళ్లకు పాల్పడుమన్నారు బిజెపి జిల్లా నాయకులారా స్థానికంగా నిర్ణయించే ఇండ్ల నిర్మాణానికి గుడి నిర్మాలకు ట్రాక్టర్ల ద్వారా ఉసుకే వెళుతుంటే మీకు అక్రమ రవాణా లాగా అనిపిస్తుందా. గత సంవత్సరం చలి వాగు ఉదృతంగా ప్రవహించి వందల ఎకరాల ఇసుక మెట్టలు పెడితే ఆ ఇసుక మెట్టలు తీసి రైతులకు మేలు చేద్దామని వచ్చిన గుత్తేదారి దగ్గర రూ.1,50,000 చెరువు కూడిక కోసం పరిమిషన్ తీసుకొని వచ్చినా గుత్తేదారి దగ్గర లక్ష రూపాయలు చేతివాటం తీసుకున్న బిజెపి మండల అధ్యక్ష మంది కొంపలు ముంచి బ్రతకడం మానేసి మంచిగా బ్రతకడం నేర్చుకో అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ హెచ్చరించారు. ఆధారలతో సహా కుందనపల్లి గ్రామంలో నిరూపించడానికి నేను సిద్ధం రావడానికి బిజెపి జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ సహాల్ విరిశారు. ఈ కార్యక్రమంలో పొన్నం సాంబయ్య ఆరెపల్లి తిరుపతి, మాడుగుల వీరయ్య, అరకొండ రాజయ్య, పొల్సాని దేవేందర్‌రావు, పొన్నం తిరుపతి, అంతటి స్వామి మాడుగుల ప్రకాష్, అబ్బు అశోక్, అమ్ము తిరుపతి, అబ్బు శ్రీను , రమేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు18, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రాంత బహుజన సామాజకి వర్గాల విముక్తి కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న అని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆయన 374 జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి ఎంఎల్ఏ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గౌడన్నలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, నాయకులు శ్రీపతి ప్రభాకర్, బుర్ర కోంరయ్య, పెరుమాండ్ల తిరుపతి, చల్లూరి మధు, ముంజాల రవీందర్, బుర్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ కార్యాలయం ప్రారంభం

*భూపాలపల్లి, ఆగస్టు18, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో బీఎంఎస్ కార్యాలయంను కోల్ సెక్టార్ ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తీరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏకేబిఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి, రమాకాంత్, పి మాదవ్‌నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, బ్రాంచి ఉపాధ్యక్షులు వెలబోయిన సుజేందర్, బ్రాంచీ సెక్రటరీ రేణికుంట్ల మల్లేష్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల నారాయణ, కోశాధికారి రఘుపతిరెడ్డి, నాయకులు అల్లం శ్రీనివాస్, ఓరం లక్ష్మణ్, పని రమేష్, రాజ్‌కుమార్, రవినాయక్, ప్రవీణ్, ఎండి యూసుఫ్, డి నారాయణ, శ్రీనివాస్, దామోదర్‌రావు, తాండ్ర మొగిలి, బోయిన వెంకటస్వామి, ఫిట్ సెక్రటరీలు శ్రీరాములు, భాస్కర్, ఎన్ రాజు, పునీత్‌రావు, ప్రవీణ్, అడప రాజు, శీలం రాజు, ఎన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు18, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో అఖిల భారత విద్యార్ధి సమాఖ్య ఆద్వర్యంలో ఆదివారం రాఖీ పండుగ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐ సంధ్య, పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడల రాజేశ్వరి, అముద్దపురం వైష్ణవి, రాధిక, మానస, సోతుకు ప్రవీణ్‌కుమార్, నేరేళ్ల జోసఫ్, పోతుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

*మహబూబాబాద్,ఆగస్టు18,ప్రభాతవార్త*



సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్‌లో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సవ్‌టోప్పో, డేవిడ్‌లు హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా అధికారులు, సంబందిత గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## చిన్నారులను ఆశీర్వదించిన సతీష్‌గౌడ్

*టేకుమట్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త*



మండలంలోని రామకృష్ణపూర్ (వి) గ్రామానికి చెందిన మంచాల శ్రీకాంత్ కుమార్తెలు శ్రేయాన్సీ, వేదాన్సిల కర్ణ వేదన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట కట్ల సదయ్య, పొన్నం బిక్షపతి గౌడ్, కొయ్యల చిరంజీవి, నేరెళ్ల రామకృష్ణగౌడ్, చిట్యాల మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ మంచాల మొగిలిరాజ్, కట్కోజ్వల అశోక్ నేరెళ్ల ఓం నారాయణగౌడ్, ఏడాకుల రాకేష్ రెడ్డి, పెసర్ విగ్నేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, ఆగస్టు18, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామానికి చెందిన పూరన ఉద్యమ విత్రుడు త్యాగంప నర్సయ్య అలియాస్ ఆనంద్ అనారోగ్య కారణాలతో ఈనెల 8న మరణించగా వారి కుటుంబానికి తోటి ఉద్యమ మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు నిర్వహించిన సంతాపసభ సందర్భంగా నిరుపేద కుటుంబానికి రూ. 70 వేల ఆర్థిక సహాయంను అందించారు. అందులో భాగంగా సీతక్క కుమారుడు సూర్యం తమ వంతు కర్తవ్యంగా రూ. 10 వేలను ఆర్థిక సహాయం అందజేయటం జరిగింది.

## ఎంఎల్‌సిని కలసిన నాయకులు

*భూపాలపల్లి, ఆగస్టు18, ప్రభాతవార్త*

తెలంగాణ జన సమితి రాష్ట్ర అద్యక్షులు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం గౌరవ అద్యక్షులు ప్రొఫేసర్ కోదండరాం ఇటివల ఎంఎల్‌సిగా పదవి బాధ్యతలు చేపట్టగా ఆయన నివాసంలో పలువురు కార్మిక నేతలు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కోదండరాంను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య, టిఎస్ యుఎస్ రత్నం కిరణ్, నాయకులు దాసరి జనార్ధన్, రాళ్లబండి బాబు, జాలిగం రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు

గార్ల, ఆగష్టు18 (ప్రభాతవార్త):

పద్మశాలీ కులబాంధవుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాలలోని మండలాల వారిగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం ప్రశాంతగా ముగిసాయి. సంఘం రాష్ట్రఅధ్యక్ష అభ్యర్థి ఎన్నిక కోసం డోర్నకల్, గార్ల మండలాలకు సంబందించిన పద్మశాలీలకు గార్ల మండల కేంద్రంలోని వర్తకసంఘ భవనంలో సంఘం రాష్ట్ర, జిల్లా ఎన్నికల బాడీ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులను ఎన్నికల నిర్వహణ అధికారులుగా నియమించి ఉదయం7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ప్రజాస్వామ్య బద్దంగా.ఎన్నికలలు నిర్వహించడం ఈక్రమంలో రెండు మండలాల కులస్థులు 77శాతం తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించిన గార్ల డోర్నకల్ మండలాల కులబాంధవులకు జిల్లా ప్రధాన కార్యదర్శి, గార్ల మండల అధ్యక్షులు అలవాల రామకృష్ణ, డోర్నకల్ మండల కార్యదర్శి కోడాటి రామారావు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఎన్నికల అధికారిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బేతి వెంకటేశ్వర్లు, మాచర్ల సుందర్‌కుమార్, వీరబత్తిని శ్రీనివాసరావు, చెన్నా నరేష్, మాద శ్రీకాంత్, అవాల పవన్‌సోమంత్, పొడుగు సంపత్‌కుమార్, సంఘం గౌరవ అధ్యక్షులు కోట ఉత్తరయ్య, డోర్నకల్ కోశాధికారి మాద శ్రీనివాసరావు, దారన్న ముత్తయ్య, చిలక శ్రీనివాస్, గుండేటి వీరభద్రం, సంగిశెట్టి రమేష్, వెంగళి మోహన్‌రావు, అలవాల నవీన్‌సాయి, జిల్లా కమిటి సభ్యులు మాద ఏకాంబరం, ఆకునూరి సురేష్, మండల నాయకులు, తదితరులున్నారు.



## సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు18,(ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని మున్సిపల్ చైర్మన్ ప్రాతినిధ్యం వహించే 19వ వార్డులోని సిపిఐ నగర్ కాలనీ, అయ్యప్పనగర్ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రేషపల్లి నవీన్, కౌన్సిల్ సభ్యులు చిదిరాల జ్ఞానేశ్వర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి సిపిఐ కాలనికి ఇంతవరకు రోడ్లు వేయకపోవడం, సిసిడ్రైన్స్ నిర్మించకపోవడం అన్యాయం అన్నారు. కాలనీలో ఇంతవరకు మిషన్ భగీరథ పైప్‌లైన్ వెయలేదన్నారు. కాలనీలో విపరీతంగా పిచ్చిమొక్కలు, చెత్తచెదారం ఉండడంతో దోమలు పెరిగిపోయి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని అన్నాంసు. మున్సిపాలిటి అధికారులు స్పందించి దోమల మందు ఫాగింగ్ చేయాలన్నారు. కుక్కలు, కోతులు, పందుల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. కాలనీలో ఇంటి నెంబర్లులేని వారందరికి ఇంటి నెంబర్లు కేటాయించి 58జీవో కింద ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల రాబోయ రోజుల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ, దిలీప్, మంగ్య, ఉమా, వెంకటేష్, సంపత్, మంగ, భీమానాయక్, సత్యవతి, అనిల్, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే సతీమణి

మహబూబాబాద్,ఆగస్టు18,(ప్రభాతవార్త

బోనాల పర్వదినం సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సతీమణి భూక్య ఉమ స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. మొదటగా వారి క్యాంపు కార్యాలయం నుండి డప్పుచప్పుళ్లు, కళాబృందాల మధ్య ఆటపాటలతో ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కోరిన కొర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ అని అన్నారు. పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పంటలు బాగా పండాలని, పశుసంపదతో రైతుల ఆర్థిక పురోగతి సాధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. వారి వెంట సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మ, లక్ష్మి, దేవి,మాలోతు సునిత, మాలోతు పద్మ, సరోజని, భూక్య పద్మ, మేనక మహిళా నాయకురాళ్లు తదితరులు ఉన్నారు.



## ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే సతీమణి

మహబూబాబాద్,ఆగస్టు18,(ప్రభాతవార్త

బోనాల పర్వదినం సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సతీమణి భూక్య ఉమ స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. మొదటగా వారి క్యాంపు కార్యాలయం నుండి డప్పుచప్పుళ్లు, కళాబృందాల మధ్య ఆటపాటలతో ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కోరిన కొర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ అని అన్నారు. పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పంటలు బాగా పండాలని, పశుసంపదతో రైతుల ఆర్థిక పురోగతి సాధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. వారి వెంట సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మ, లక్ష్మి, దేవి,మాలోతు సునిత, మాలోతు పద్మ, సరోజని, భూక్య పద్మ, మేనక మహిళా నాయకురాళ్లు తదితరులు ఉన్నారు.



## నిందితున్ని కఠినంగా శిక్షించాలి

కురవి,ఆగస్టు18,(ప్రభాతవార్త

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతా నగరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వినర్ గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గడిసెంటర్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయ, ఫోక్సో చట్టాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఘటన జరిగిన మూడు రోజులు గడుస్తున్నా నిందితులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేందర్, మురళి, అనిల్, తరుణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న

గార్ల, ఆగష్టు18 (ప్రభాతవార్త):



బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గౌడజాతి ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మండల గౌడసంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ అన్నారు. బహుజన వీరుడు సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండలంలో సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూసెంటర్‌లో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్‌కట్‌చేసి ఘనంగా నివాళ్ళు అర్పించి. స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజన్సి ప్రాంతాలలో నివసిస్తున్న గౌడకులస్థులను ఎస్టిజాబితాలో చేర్చి కులదృవీకరణ పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. సర్దార్ పాపన్న జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. బహుజనులకు అండగా నిలిచి గోల్కొండ కోటను జయించి మంచి పరిపాలన అందించిన వీరుడని అన్నారు. ట్యాంకుబండ్‌పై పాపన్న కాంసం విగ్రహాన్ని ఏర్పాటు చేసి చరిత్రను ముందు తరాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మండల నాయకులు మండా రవిగౌడ్, తోడేటి విజయరాముడు గౌడ్, సత్యనారాయణగౌడ్, వెంకకనటాజ్యం గౌడ్, ఉమేష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, కత్తివెంకన్న గౌడ్, తోడేటిరవిగౌడ్, గన్నెబోయిన కుమారస్వామి గౌడ్, ఇల్లందు ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వర్‌రావు, లెనిన్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా యూత్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, తదితరులున్నారు.

## నేడే రాఖీ పూర్ణిమ

మహబూబాబాద్,ఆగస్టు18,(ప్రభాతవార్త

అన్న,చెల్లెలకు ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ. అన్న రక్షగా చెల్లి, చెల్లికి రక్షగా అన్న వీరద్దరు దేశానికి రక్ష. తనకు ప్రతినిత్యం అన్న రక్షగా ఉంటాడని సొదరిమణులు తమ సొదరులకు రాఖీలు కడుతారు. దేశంలో సొదర సొదరీమణుల మధ్య ప్రేమ చాటి చెప్పేందుకు అత్యంత ఘనంగా జరుపుకునే పవిత్రమైన పండుగ రాఖీ పండుగ. రాఖీ పౌర్ణమిని శ్రావణ పూర్ణిమ, జంధ్యాల పౌర్ణమి అనే పేర్లతో పిలుస్తారు. గతేడాదితో పోలిస్తే ఈ యెడాది రాఖీలకు మహబూబాబాద్ జిల్లాలో డిమాండ్ పెరిగింది. ఒక్కొ రాఖీ వందల్లో ధర పలుకుతుందని మహిళలు చెబుతున్నారు. రాఖీ పర్వదినం సందర్భంగా స్వీట్ల షాపులకు గిరాకి పెరిగింది. దీంతో జిల్లాకేంద్రం అంతటా సొదరిమణులతో షాపులు కిటకిటలాడుతున్నాయి. ఉదయాన్నె తలస్నానాలు ఆచరించి సొదరునికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు తినిపించుకుంటారు. అయితే నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో తమ సొదరులు ఉండాలని సొదరిమణులు దీవిస్తారు.



## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయండి

*దంతాలపల్లి,ఆగష్టు 18, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాలకులు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ



ఆధ్వర్యంలో ఈ నెల 22న చేపట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించినట్లు తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతు రుణమాఫీ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు 45%మందికి రుణాలు మాఫీ కాలేదన్నారు. ఇవేకాకుండా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ డివిజన్ నాయకులు ఉడుగుల రాములు, మండల సహాయకార్యదర్శి సెగ్గం యాకయ్యతోపాటు దూదిమెట్ల లింగయ్య, గంధ్ర ప్రవీణ్, మధు, మహేష్, వెంకన్న పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న

*ఇనుగుర్తి,ఆగష్టు 18, ప్రభాతవార్త*

బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న అని పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న అన్నారు. గౌడ కౌండిన్య సంక్షేమసంఘం, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయిపాపన్న 374వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు ముఖ్య



అతిథిగా విచ్చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించిన అనంతరం మాట్లాడుతూ...మండల కేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని అందచేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన పలు కుటుంబాలను సందర్శించి పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, గౌడ కౌండిన్య సంక్షేమసంఘం గౌరవ సలహాదారులు ఏఎస్ఐ కందునూరి వెంకన్న, ఉపాధ్యక్షులు శ్రీను, కార్తీక్, గండి అశోక్, కేజీకెఎస్ నాయకులు గండు నాగన్న, గుజ్జునూరి బాబూరావు, బేతుమల్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య, వరుపాటి రవీందర్, వేముల శ్రీనివాస్, సుధీర్, వీరేందర్, సాయి, వెంకన్న, కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే డిమాండ్లను సాధించుకోవాలి

*నర్సింహులపేట,ఆగష్టు 18, ప్రభాతవార్త*

ఐక్యతతోనే డిమాండ్లను సాధించుకోవచ్చునని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బత్తుల రమేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలిఅధ్యక్షుని ఎన్నికలో బాగంగా ఓటు వేయడానికి నెల్లికుదురు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పద్మశాలీల డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్, గ్రామ అధ్యక్షులు మేఖల యాకయ్య, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాసన, పాప మండల అధ్యక్షులు కొండబత్తిని రవికుమార్, పెండెం సూరయ్య, జంజిరాల నర్సయ్య, సోమయ్య, శ్రీనివాస్, చిలుకమూరి మహేష్, వెన్నం వెంకన్న, ప్రదీఫ్, రమేష్, సుధాకర్, ఉమేష్, వెంకన్న, కె వెంకన్న, మేఖల మల్లయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని విమర్శించడం పెద్దికి తగదు

*నర్సంపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ విమర్శించారు. పది సంవత్సరాల పాలనలో నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడం లక్ష రూపాయల రుణమాఫీని మాఫీ చేయలేని అసమర్థులన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయి జీర్ణించుకోలేని పరిస్థితిలో అనవసరమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. పట్టణంలో ఉన్న కుల సంఘాలకు ఆత్మ భవనాలు నిర్మిస్తానని చెప్పి ఒక్కో భవనానికి రూ.50 లక్షల నిధులు తెప్పిస్తానని చెప్పి కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేసిన విషయాన్ని పెద్ది మోసపోవద్దన్నారు. ప్రస్తుత పరిస్థితిలో టిఆర్ఎస్ పార్టీ దశ దిశ ఏమిటో అర్థం కాని పరిస్థితిలో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న దొంతి మాధవరెడ్డిని విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెండెం రామానంద్

*నర్సంపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణ వాస్తవ్యులు కోడాటి మురళీకృష్ణ-సంధ్యారాణి కుమార్తె



మనీషా- రజినీకాంత్‌ల వివాహ వేడుకల్లో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్క ముడి అశోక్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, 5వ వార్డు ప్రధాన కార్యదర్శి కొప్పు అవోక్, మేడం కుమార్, గోక వేద ప్రకాష్, ఎదరబోయిన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవత ఆటో యూనియన్ అధ్యక్షునిగా సొంటిరెడ్డి

*నెక్కొండ, ఆగష్టు 18, ప్రభాతవార్త*

వరంగల్ మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల నుండి నవత ఆటో యూనియన్ పలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఓ మంచి గుర్తింపు పొందింది అలాంటి నవత ఆటో యూనియన్‌కు ఆదివారం గౌరవ



అధ్యక్షుడిగా యూనియన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఎంపికైన రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఆటో డ్రైవర్లకు అందే ప్రతి లబ్ది చేకూరేలా కృషి చేస్తానని అన్నారు. తర్వాత నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మొదం సురేష్ మాట్లాడుతూ డ్రైవర్లకు, హెల్త్ కార్డులు, ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు, ఇళ్ల స్థలాలు, ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యాలు, ప్రభుత్వం నుంచి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవత ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీను, ప్రధాన కార్యదర్శి పొదిల సుభాష్, శ్రీరంగం శ్రీనివాస్, నవత ఆటో యూనియన్ సభ్యులు బానోతు భద్రు, వుల్లేరావు ప్రభాకర్, ఆటో యూనియన్ సభ్యులు పిట్టల బిక్షపతి, కుమార్, సలీం, అమీర్, స్వామి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన నింధితులను తక్షణమే శిక్షించాలి

*దుగ్గొండి, ఆగష్టు 18, ప్రభాతవార్త*

కలకత్తాలోని జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం పివోడబ్ల్యూ స్త్రీ సంఘటన ఆధ్వర్యంలో నిరసన తెలిపి జిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత మాట్లాడుతూ జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడే వైద్యాధికారులను హత్య చేయడం సరికాదన్నారు. డాక్టర్లను హత్య చేసిన నింధితులను అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ సంఘటన నాయకులు బాశబోయిన అనిత, గంగరబోయిన విజయ, బక్కగట్ల శోభ, లక్ష్మి, మమత, మేక దేవేంద్ర, పల్లకొండ రజిత, యాకలక్ష్మి, స్వరూప, సమ్మక్క, శ్వేత, స్వప్న, నాయకులు భూమ అశోక్, కడారి సురేష్, పిల్లల చిరంజీవి, కడారి నగేష్, గట్టు మొగిళి, సురేష్, పల్లకొండ రాజు, దండు రాజు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మండల అధ్యక్షునిగా సురేష్‌నాయక్

*చిన్నగూడూరు,ఆగష్టు18,ప్రభాతవార్త*



సేవాలాల్‌సేన చిన్నగూడూరు మండల అధ్య క్షునిగా రెండవసారి బాదావత్ సురేష్‌నాయక్ ఎన్నిక య్యారు. ఆదివారం సేవాలా ల్‌సేన వ్యవ స్థాపక అధ్య క్షుడు భూక్య సంజీవ్‌నాయక్ చేతుల మీదుగా నియామక పత్రా న్ని అందుకున్నారు. అనంతరం సురేష్‌నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారిందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. చిన్న గూడూరులో సేవాలాల్‌సేన బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు.

## దానాలలో మహాదానం రక్తదానం చాలా గొప్పది

### -రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలి

*దుగ్గొండి, ఆగష్టు 18, ప్రభాతవార్త*

దానాలలో మహాదానం రక్తదానం చాలా గొప్పదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదినం సంద్భంగా దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్పదన్నారు. సమాజంలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటం ఎంతో విలువై



నదన్నారు. అనంతరం 40యూనిట్ల బ్లడ్‌ను ఎంజిఎం ఆసుపత్రికి అంది ంచడం జరిగిందన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దంజ్యానాయక్, హింగ్యె రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, నాయకులు మాదాసి సాంబయ్య, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పెండ్లి వెంకన్న, నరేష్, కొల్లూరి రాజు, బొమ్మనేని భరత్‌రెడ్డి, ద్యాగం శివాజీ, నరిగె ప్రవీణ్, రవి, వర్మ, కృష్ణ, నాగరాజు, నవీన్‌కుమార్, ప్రభు, అజ్మీర తిరుపతి, బాబు, గోవర్ధన్, ప్రకాష్, రోహిత్, ప్రదీప్, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*చెన్నారావుపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో బాధిత కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన లక్క శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయన స్వగృహానికి చేరుకొని శంకరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుమారులు లక్క కుమారస్వామి, లక్క విజయ్‌లను పరామర్శించారు. వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెల రమేష్, ఉపాధ్యక్షులు మాజీ ఎంపిపి వీరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, కుండె కుమారస్వామి, బొంద శ్రీనివాస్, లక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు

## -మరిపెడ ఎస్సై సతీష్‌గౌడ్

*మరిపెడ,ఆగస్టు18,(ప్రభాతవార్త)*

వ్యాపారులు ధనార్జన కొరకు అతి తక్కువ టైంలో అధికంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్‌గౌడ్ ప్రజలను, వ్యాపారులను హెచ్చరించారు. ఆదివారం మండలంలోని తానంచెర్ల శివారులో పక్కా సమాచారం మేరకు ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజిల పటికను స్వాదీనపర్చుకొని అందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ జీవితాలను సుఖవంతంగా గడుపుకోవాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఏ వ్యాపారం చేసినా ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. గ్రామాల్లో ఏమైనా అక్రమ



వ్యాపారాలు జరిగితే తమకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రక్షాబంధన్...

**-అన్నాచెల్లె, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ వేడుక రాఖీపండుగ**

**-సోదరీ, సోదరుల అనుబంధానికి ప్రతీక...-నేడు రాఖీ పండుగ**

**సందర్భంగా కిటకిటలాడుతున్న రాఖీ దుకాణాలు**

*పరకాల- (ప్రభాతవార్త):*



భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా రక్షాబంధన్ పండుగకు ప్రత్యేక సంతరించుకుంది. సాంప్రదాయ పండుగలకు కుటుంబంలో ఎంత విశిష్టత ఉంటుంది. ప్రతి పండుగ రుతుక్రమాన్ని శాస్త్రీయతను తెలుపుతుంది. శ్రావణమాసం ప్రకృతి రుతువులలో వచ్చే ముఖ్యమైన మాసం. ఈ మాసంలో వచ్చే అతి ముఖ్యమైన పండుగ రాఖీ పండుగ. ఒకటి సోదర, సోదరీమణుల ఆత్మీయత, అనురాగాలకు సూచికగా దీనిని నిర్వహించుకుంటారు. తనకు రక్షగా ఉండాలని కోరుతూ సోదరీ తన సోదరుడికి రాఖీ కడుతుంది. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీ అయిన రక్షాబంధన్ పండుగను నేడు జరుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులు అన్నానీ అనురాగం ఎన్నో జన్మల బంధం అని అన్నా చెల్లెలు జీవితమంతా సుఖ సంతోషాలతో ఆత్మీయత బంధం కడవరకు ఇలాగే కొనసాగాలని కోరుకుంటారు. శ్రావణమాసంలో వచ్చే పూర్ణిమనాడు సూర్యోదయానికి ముందుగానే ఆడపిల్లలు తలారా స్నానం చేసి తమ తమ అన్నలకు తమ్ముళ్లకు స్నానం చేయించి నూతన వస్త్రాలు ధరించి రాఖీలను ఒక పళ్లెంలో పెట్టి దీపారాధన చేసిన కుందిని అందులో పెట్టి అక్షింతలు తీపి, పిండి వంటలు తయారుగా ఉంచి సోదరుల ఎదుట కూర్చొని అతని నుదుట కుంకుమ తదితరాల బొట్టును పెట్టిన రాఖీ కడుతారు. అన్నాతమ్ముల్లు తమకు అక్కా చెల్లెలు కట్టిన రాఖీని ఆ రోజు మొత్తం తమ చేతులకు ఉంచుకుంటారు. రాఖీకి ఉన్న పవిత్రత శ్రావణ పౌర్ణమి రోజు అక్కా, చెల్లెల్లు సోదరులకు కట్టే రాఖీ ద్వారా తమ తమ అన్నా తమ్ముళ్ల తలపెట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని వారికి సకల శుభాలు, సౌక్యము చేకూరాలని కోరుకునే కోరికలకు సంకేతం, దానికి ప్రత్యుపకారంగా తమ ప్రానాన్ని త్యాగం చేసి అయినా అక్కా చెల్లెల మన మర్యాదలు కాపాడతానని అన్నా, తమ్ముళ్ల ప్రమాణం చేస్తారు. ఈ పండుగ పిల్లలకు, పెద్దలకు చాలా సంతోషంగా సరదాగా ఉంటుంది. కిటకిటలాడుతున్న రాఖీ దుకాణాలు....

రాఖీ పండుగను పురస్కరించుకొని పరకాల పట్టణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాఖీల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా దేవుడి ప్రతిమల ఆకారం ఆధ్యాత్మికతను ఇష్టపడే వారి కోసం ఓం, స్వస్తిక్ చిన్నారులను ఆకర్షించే కార్టున్ బొమ్మల రాఖీలు, అన్ని వర్గాల వారి కోసం నెమలి పించన్ రాఖీలు మార్కెట్‌లో అమ్మడానికి సిద్ధంగా ఉన్నాయి. అన్నా చెల్లెలు అక్కా, తమ్ముళ్ల మధ్య పవిత్రమైన అనుబంధం రక్షాబంధన్‌తో పదిలంగా ఉండాలనే భావాలతో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. కుల మతాలకు అతీతంగా నిర్వహించే రక్షాబంధన్ వేడుకలలో పలు పంచుకోవడం ఒక సువర్ణావకాశంగా భావిస్తారు.

# గౌడన్నలకు ప్రభుత్వం అండ

## -మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

*పరకాల, ఆగస్టు 18, (ప్రభాతవార్త)*



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు వారి కుటుంబాలకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాటమయ్య రక్ష కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గౌడన్నలు ఉత్పత్తి చేసే కల్లు నీరతో పాటు 80 రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని, కేరళలో ఈ ఉత్పత్తులు పెద్ద ఎత్తున విక్రయాలు చేస్తున్నారన్నారు. గౌడన్నలకు గత ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా ఉపయోగపడేలా పథకాలు రూపిందించలేదని అన్నారు. నిత్యం గౌడన్నలు సుమారు 15 నుంచి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాధిని వెల్లదీస్తున్నారన్నారు. పల్లెలోనే కాకుండా పట్టణాల్లో సైతం రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో తాటి చెట్లను, ఈత చెట్లను పెంచుతూ ఉపాధి పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కల్లును నెచురల్ ప్రోడక్ట్‌గా అమ్మేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. పరకాల నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు అనువైన ప్రాంతం ఉందని, అందుకోసం పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. పోరుపానికి, పోరాటానికి మారుపేరు గౌడన్నలు,బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు గట్లపై కడా చెట్లు నాటేలా ఇరిగేషన్ విభాగం చర్యలు చేపట్టాలని, కుల వృత్తుపై ఆధారపడి సోదరులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివి. వాళ్లను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ నరసింహ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# కోతుల దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

*కురవి,ఆగస్టు18,(ప్రభాతవార్త)*

సీరోలు మండలం కాంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు గడ్డి కౌసల్యపై ఆదివారం కోతుల గుంపు దాడిచేయడంతో ఆమె తీవ్ర గాయాలపాలైంది. పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని అధికారులు స్పందించి కోతులను నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గుట్కా స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా

**భారిగా టొబాకో ప్రొడక్ట్ పట్టివేత3 గురికి నోటీసులు**

*గీసుకొండ (ప్రభాతవార్త) :*



వరంగల్ జిల్లాలో ప్రభుత్వ నిషేదిత టొబాకో ప్రొడక్ట్ స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝులిపించారు. అందులో భాగంగా భారిగా టొబాకో స్టాకు పట్టుకొని 3 గురికి నోటీసులు గీసుకొండ పోలీసులు జారీ చేశారు. ఇందులో టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు సిఐ రవికుమార్, సిఐ పవన్ కుమార్ రెండు బృందాలుగా ఏర్పాటు అయి బస్తి చేశారు. ఆదివారం తెల్లవారుజామున పిన్నవారి వీదిలో 1.79.260, గొర్రెకుంటలో 70,140, మట్వాడలో 92,560 విలువగల టొబాకో ప్రొడక్ట్స్ పట్టుకున్నారు. ప్రభుత్వ నిషేధిత వ్యాపారం చేస్తున్న వారికి నోటీసులు జారీచేశారు.

# రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల

## -రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కు కొత్తకాదు

*పరకాల, ఆగస్టు 18, (ప్రభాతవార్త)*



రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల అని రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కు కొత్తకాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శికి అందజేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాలని, ఎమ్మెల్సీ చెప్పింది. రుణమాఫీ కోసం రూ. 40వేల కోట్లు అవసరమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. రూ31 వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని, రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిందని, చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి వంద శాతం చేశామని మరోసారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 25లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టి మోసం చేశారని అన్నారు. కనీసం 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఒకవైపు రైతుబంధు రాక పూర్తి స్థాయిలో రుణమాఫీ కాక పోవడంతో రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు ఏనాడు ఇబ్బందులకు గురికాలేదన్నారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కాని రైతు వివరాలను సేకరిస్తామని వివరాలను జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శికి అందజేస్తామని అన్నారు. రుణమాఫీ విషయంలో పూటకోమాట చెప్తూ కాలం గడిపిన రేవంత్‌రెడ్డి రైతుబందు ఇవ్వాలనే విషయం రైతులకు గుర్తులేకుండా చేశాని అన్నారు. ఈ ప్రబుత్వం రైతులకు రైతుబంధు కింద ఇవ్వాల్సిన డబ్బులెన్ని రుణమాఫీ కింద ఇచ్చిన డబ్బులెన్ని అని రైతులు గమనించాలని కోరారు. సమావేశాల్లో దేవుల్లపైన ఒట్లు వేసి రేవంత్‌రెడ్డి ప్రజలను, రైతులను మోసం చేసి, హిందు, ముస్లిం, క్రిస్టియన్ల నమ్ముకున్న దేవుళ్లకు కూడా ద్రోహానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. రేవంత్ పాం ప్రజలకు శాపం కావద్దని ఆ దేవుళ్లను వేడుకుంటున్నానని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు గ్రామ మండల స్థాయి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు ఈనెల 21నుండి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రుణమాఫీ కానీ రైతుల వివరాలు పార్టీ ఇచ్చిన ప్రొఫార్మలో సేకరించాలని కోరారు. ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులు గమనించి పార్టీలకు అతీతంగా రైతులంతా ఏకమై రేవంత్‌రెడ్డి మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## నేడు యధావిధిగా కొనసాగనున్న ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త : ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం నేడు యధావిధిగా కొనసాగుతుందని, ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఈనెల 19న (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా ఉంటుందని, జిల్లా ప్రజలు ఈవిషయం గమనించాలన్నారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచేనచందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క



వెంకటాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త : గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లెలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను, గ్రంథాలయాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణం పెండింగ్‌లో ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, రెండు కోట్ల 15 లక్షల రూపాయల నిధులతో పాలంపేట రోడ్డు మరమ్మతులు చేయడం జరుగుతుందని, స్మశాన వాటిక నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. మంచి చెడు ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక మహిళలకు మంత్రి సీతక్క రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అందరూ ఆడబిడ్డల్ని గౌరవిస్తూ రక్షిస్తూ వారికి అండగా నిలుస్తూ అన్ని రంగాల్లో వారికి ప్రోత్సహం కల్పిస్తూ ఎదగనివ్వాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాలలో చాలా సంవత్సరాల క్రితం కొంతమంది దాతలు తమ భూమిని విరాళంగా ఇచ్చి గ్రామ పంచాయతీ భవనాలు ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మించుటకు ఇచ్చి ప్రజల మనుషులను గెలుచుకునే వారని కానీ నేడు ఈ కాలంలో కూడా గ్రామ పంచాయతీ భవనం నకు భూమీ విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని గ్రామంలో సొంత నిధులతో భూమి తో పాటు భవనం నిర్మించి గ్రంథాలయం ఏర్పాటు చేసి బహుమానంగా విరాళం ఇచ్చి గ్రామ పంచాయతీ భవనాలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు సహకారించే వారని ఆమె వివరించారు. గ్రంథాలయం గ్రామంలో అనేక మంది యువతకు ఎతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్తానిక సంస్థలు పి.శ్రీజ, సిఈఓ సంపత్ రావు, పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనినా, ఎంపీడీఓ, ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, స్థల భవన నిర్మాణ దాతలు తూడి రవీందర్ రెడ్డి, సుకేందర్ రెడ్డి, మందల లక్ష్మీ (మాజీ సర్పంచ్), సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మీ ప్రేమ వెలకట్టలేనిది

## కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటా

### రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి



గీసుకొండ ప్రభాతవార్త : గురువారం రోజున నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్య క్రమాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుపా సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గీసుకొండ మండలం, 16వ డివవిజన్ ధర్మారంలో ఘన స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి మరియు స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని డివిజన్ నాయకులు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అంతులేని అభిమానానికి మంత్ర ముగ్దులయ్యారని, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటూ తన వంతు సహకారం అందిస్తానని, డివిజన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లెం సుధాకర్, ఐఎన్‌టియుసి నాయకులు దాసారపు ఎసారన్న, మహ్మద్ జానీ, గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను రాజు, గొర్రెకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు ల్యాదల్ల సంపత్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలబోయిన శివకుమార్, కొమ్ముల చంద్రమోహన్, అంకేశ్వర రాజు, అనిల్, ఎపెంతల చందు, పిట్టల అనిల్, సాయి కుమార్, అంకేశన్వర్ రాజు, కొమ్ముల సురేందర్, రాహుల్, పిట్టల భానుప్రసాద్,పూస కార్తీక్, రాజశేఖర్, కరుణాకర్ వెంకన్న ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)

ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త : సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరుపడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతీ ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని నా కోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు, జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ అని అన్నారు. సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలాషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడరని, అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కోసం ప్రభుత్వ సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఒక మామూలు మనిషి తన కళ్ల ముందు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదురించాలని ఉద్దేశంతోనే తనతో ఎలాంటి సైన్యం లేకున్న ఆస్తి అంతస్తులు లేకున్న అప్పటి ప్రభువులు అధిక పన్నుల వసూలు చేస్తుంటే వారిని ఎదిరించి దాదాపు అనేక కోటలను తన ఆధీనంలోకి తెచ్చుకొని ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రాజులు రాజ్యాలు అంతరించిన అనంతరం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని నేటికి ప్రజలకు సమస్యలు ఎదురవుతే స్థానిక అధికారులకు తెలియజేయాలని లేదా రాజ్యాంగ బద్ధంగా ప్రజలు అధికారులను ప్రశ్నించవచ్చనని తెలిపారు. స్థానిక గౌడన్న సమస్యలను తమ పరిధిలో ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలు మంత్రి సీతక్క అందజేశారు. అనంతరం మంత్రి సీతక్క కలెక్టర్‌కు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీఈఓ సంపత్ రావు, ఎక్సైజ్ సిఐ సుధీర్ కుమార్, బీసీ కులస్తులు, బీసీ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364